విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు...

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 352 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | గురువారం 14 మే 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


## ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒకరు ఇక్కడి నుంచే ఉండాలి

నిడమర్రు వద్ద కిమ్స్ ఆస్పత్రికి భూమిపూజ, బైసర్ స్కిల్ వర్సిటీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు

2027 మే 13న కిమ్స్ ఆస్పత్రిని ప్రారంభిస్తామని వెల్లడి



**అమరావతి**

రాజధాని అమరావతిలో త్వరలోనే 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి రాబోతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనికి ఎలాంటి అనుమతులు కావాలన్న త్వరగా ఇస్తామని వెల్లడించారు. మంగళగిరి మండలం నిడమర్రులో కిమ్స్ ఆస్పత్రి నిర్మాణానికి సీఎం చంద్రబాబు భూమిపూజ చేశారు. అనంతరం బైసర్ స్కిల్ వర్సిటీ నిర్మాణానికి - మిగతా 2లో



## నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో అరెస్టుల పరంపర

- దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సీబీఐ సోదాలు
- పేపర్ లీక్ కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన సీబీఐ
- ఏబీవీపీ, కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

## బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని సైబర్ నేరాలు

# అరికట్టాలి



- అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఏపీలో సైబర్ నేరాల్లో తక్షణ స్పందన, నియంత్రణా వ్యవస్థపై సమీక్ష నిర్వహించిన సీఎం
- బ్యాంక్ ఖాతాలను సైబర్ నేరగాళ్లు వినియోగించకుండా చేపట్టాల్సిన చర్యలు
- గోల్డెన్ అవర్, తదితర అంశాలపై సమాలోచనలు

**అమరావతి**

సైబర్ నేరాల్లో తక్షణ స్పందన-ఏపీలో నియంత్రణా వ్యవస్థపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపకల్పనపై చర్చించారు. ఇతరుల బ్యాంక్ ఖాతాలను సైబర్ నేరగాళ్లు వినియోగించకుండా చేపట్టాల్సిన చర్యలు, గోల్డెన్ అవర్, ఏపీ సైబర్ పాలసీ తదితర అంశాలపై సమాలోచనలు చేశారు. సైబర్, ఆర్థిక నేరాలకు సంబంధించి 9.29 లక్షల కాల్స్ బాధితుల - మిగతా 2లో

## రైతులకు గుడ్ న్యూస్

- వరి కనీస మద్దతు ధర పెంపు
- క్వింటా వరికి కనీస మద్దతు ధర రూ.72 పెంచి రూ.2,441కి పెంపు
- క్వింటా జొన్న మద్దతు ధర రూ.4,023కు పెంచిన కేంద్రం





## హిందూయిజం ఒక జీవన విధానం

- విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి గుడికి వెళ్లడం తప్పనిసరేం కాదు
- సుప్రీంకోర్టు
- హిందూయిజంపై విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి ఇంట్లో ఒక దీపాన్ని వెలిగించుకున్నా సరిపోతుందని వ్యాఖ్య

## పసుపు పండుగకు సిద్ధమవుతున్న

# నెల్లూరు



- 'మహానాడు'కు 400 ఎకరాల్లో ముమ్మరంగా ఏర్పాట్లు
- ఇఫ్కో సెజ్ భూముల్లో ఈ నెల 27 నుంచి మూడు రోజుల పాటు టీడీపీ మహానాడు
- నిన్నటి వరకూ చిట్టడవి, నేడు మహా మైదానం
- యుద్ధ ప్రాతిపదికన 400 ఎకరాల చదును

**అమరావతి**

నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్మాత్మక 'మహానాడు' పండుగకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొడవలూరు మండలం రాచర్లపాడు పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ భూముల్లో ఈ పసుపు పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ మహా సభలు జరగనున్నాయి. నిన్నటి వరకూ చిట్టడవిగా ఉన్న ఆ ప్రాంతం, నేడు ఒక మహా మైదానంగా రూపుదిద్దుకుంటోంది. రాష్ట్ర భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించే ఈ సభల కోసం పసుపు శ్రేణులు శ్రమిస్తున్నాయి. మిగతా 2లో



## రోడ్లపైకి వచ్చి జెన్-జీ నిరసనలు చేపట్టాలి

- నీట్ రద్దు వేళ కేజ్రీవాల్ పిలుపు
- మన జెన్-జీ మంత్రులను జైలుకు పంపలేరా
- నీట్-యూజీ పేపర్ లీకేజీపై నిరసనలు తెలపడానికి జెన్-జీ రోడ్లపైకి రావాలి
- కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు

## వార్షికాదాయం రూ.10 లక్షలు దాటితే


# నో గ్యాస్ సబ్సిడీ!



- ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ నుంచి వినియోగదారులకు మెసేజ్
- మే 1 నుంచి కమర్షియల్ గ్యాస్ ధర రూ.993
- గతంలో 'గివ్ ఇట్ అప్' పేరుతో స్వచ్ఛందంగా గ్యాస్ సబ్సిడీని వదులుకున్న పలువురు

**హైదరాబాద్**

వార్షికాదాయం రూ.10 లక్షలు కన్న ఎక్కువ ఉన్నవారు గ్యాస్ సబ్సిడీకి అర్హులు కాదు. గ్యాస్ సబ్సిడీ పొందుతున్న గృహ వినియోగదారులకు ఆయిల్ మార్కెటింగ్ - మిగతా 2లో



## పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా రంగసామి ప్రమాణం

- ఐదోసారి సీఎంగా బాధ్యతలు
- పుదుచ్చేరి సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రంగసామి
- రంగసామి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న బీజేపీ చీఫ్ నితిన్ నబిన్

## వంటగ్యాస్, బియ్యం అక్రమ రవాణా, పెట్రోల్ నిల్వలపై

# నిఘా ఉంచాలి

- గ్యాస్ సరఫరా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన నాదెండ్ల
- సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ పర్యవేక్షణ లోపంతో గ్యాస్ డెలివరీలో జాప్యం జరుగుతోందని ఆగ్రహం
- కొన్ని జిల్లాల్లో గ్యాస్ బుకింగ్ చేసినా డెలివరీలో తీవ్ర జాప్యం జరుగుతోంది
- గ్యాస్ బుక్ చేసిన 4 నుంచి 5 రోజుల్లోనే వినియోగదారుడి ఇంటికి సిలిండర్ చేరేలా యంత్రాంగం పనిచేయాలి
- పెట్రోల్ బంకుల వద్ద కృత్రిమ కొరత సృష్టించకుండా నిత్యం తనిఖీలు నిర్వహించాలి




**అమరావతి**

రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో నెలకొన్న బ్యాక్‌లాగ్స్‌ను ఈ నెల 16వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరించాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. విజయవాడ నుంచి జిల్లాల పౌర సరఫరాల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్యాస్ సరఫరా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా నిరోధం, పెట్రోల్ బంకుల పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. కొన్ని జిల్లాల్లో గ్యాస్ బుకింగ్ చేసినా డెలివరీలో తీవ్ర జాప్యం జరుగుతోందని, ముఖ్యంగా పశ్చిమ గోదావరి, ఏలూరు, అనకాపల్లి, విశాఖపట్నం, గుంటూరు జిల్లాల్లో బ్యాక్‌లాగ్స్ - మిగతా 2లో

## బలపరీక్షలో నెగ్గిన విజయ్

- టీవీకే సర్కార్‌కు అనుకూలంగా 144 ఓట్లు- డీఎంకే వాకౌట్
- విజయ్ ప్రభుత్వానికి 144 మంది శాసనసభ్యుల మద్దతు
- విజయ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేసిన 22 మంది సభ్యులు
- బలపరీక్ష సమయంలో వాకౌట్ చేసిన డీఎంకే
- మద్దతు ఇచ్చిన కాంగ్రెస్, వీసీకే, సీపీఐ



# ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒకరు ఇక్కడి నుంచే ఉండాలి

-మొదటిపేజీ తరువాయి
శంకుస్థాపన చేశారు. అమరావతిలో కిమ్స్ ఆస్పత్రి, స్కిల్ వర్సిటీకి 23 ఎకరాలను సీఆర్‌డీఏ కేటాయించింది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్?, మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ గంటి హరీష్, పలువురు నేతలు పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యసేవలో లక్ష మంది సేవలు అందించే విధంగా తయారు చేయాలని, ప్రపంచంలో ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒక్కరు ఇక్కడి నుంచే ఉండాలని అన్నారు. అలానే 1000 మంది ట్రైనీలను సిద్ధం చేస్తామని వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్అండ్‌టీ కలిసి పని మట్నదలుపెట్టారని తెలిపారు. డిసెంబర్ నాటికి భారత్‌కు క్వాంటం కంప్యూటింగ్‌కు చిరునామాకు అమరావతి అవుతుందని రెండేళ్లలో ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు అమరావతి నుంచి సరఫరా చేస్తామని వెల్లడించారు. అలానే విదేశాలపై ఆధారపడకుండా అందరూ కరెంట్ ఉత్పత్తి తయారు చేసుకోవాలని అన్నారు. రూ.2.40కే యూనిట్ కరెంట్ ఉత్పత్తి చేస్తున్నామని కరెంట్ ఛార్జీలు తగ్గుస్తున్నామని సీఎం వివరించారు.

**లక్ష మందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ**

సంపద సృష్టించడం చాలా సులభమని సీఎం అన్నారు. హైదరాబాద్ దేశానికి మెడికల్ హబ్‌గా తయారైందని కొనియాడారు. లక్ష మందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వైద్యులు కూడా ఏఐని నేర్చుకుంటున్నారని చెప్పారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన అరాచకం గతంలో ఎప్పుడూ చూడలేదని సీఎం చంద్రబాబు తెలిపారు. లక్ష మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని సీఎం స్పష్టం చేశారు. 2027 మే 13న కిమ్స్ ఆస్పత్రిని ప్రారంభిస్తామని వెల్లడించారు. 2028 ఆగస్టు 15 కంటే ముందే విశాఖలో గూగుల్ ఆపరేషన్‌లు ప్రారంభిస్తుందని అలానే 2028 డిసెంబర్‌లోపు ఫేస్ 1 పూర్తి చేయాలని ఆర్సెల్లార్ మిత్తల్‌కు ఆదేశాలు ఇచ్చామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

"ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేయకుండా చర్యలు తీసుకున్నాం. ప్రపంచంలో అనేక మార్పులు వస్తున్నాయి. వైద్యుల కంటే నర్సులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్రంలో ఆరోగ్యానికి రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. యూరియా వేసి పంటలు పండిస్తున్నారు. అందరి ఆరోగ్యం కాపాడే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. భవిష్యత్తులో వర్క్ ఫ్రం హోం వస్తుంది.. ప్రభుత్వంలో కూడా తీసుకొస్తాం. పది కార్లతో కాన్వాయ్‌గా రావడం ఫ్యాషనైంది సెక్యూరిటీ అర్థవంతంగా ఉండాలి. ప్రతి ఇంటిపై సోలార్ పెట్టుకోండి విద్యుత్ ఛార్జీలు చెల్లించే అవసరం ఉండదు. సోలార్ ఏర్పాటు చేసుకునేవారికి సబ్సిడీ కూడా అందిస్తున్నాం."- చంద్రబాబు, ముఖ్యమంత్రి

**విశ్వనగరంగా విశాఖ**

రాజధానికి భూములిచ్చిన రైతులకు అండగా ఉంటామని ఫేజ్-2కు పిలుపునిస్తే రైతులు ముందుకొచ్చారని సీఎం అన్నారు. రాబోయే 20 ఏళ్లలో ప్రపంచంలోనే గొప్పదైన నగరంగా అమరావతి నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక్క అమరావతిపైనే శ్రద్ధ పెట్టట్లేదని విశాఖను విశ్వనగరంగా చేస్తున్నామని వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తున్నామని అక్కడికి అనేక పరిశ్రమలు వస్తున్నాయని వెల్లడించారు. ఏరో స్పేస్ హబ్‌గా అనంతపురం, టెక్నాలజీ హబ్‌గా రాయలసీమ తయారవుతోందని అన్నారు. తిరుపతిలో ఏరో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ వస్తోందని తెలిపారు. అలానే శ్రీసిటీ ఇండస్ట్రియల్ హబ్‌గా తయారైందని సీఎం తెలిపారు. అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు ఉన్నాయని గోవాను మించిన టూరిజం కేంద్రంగా సూర్యలంక మారుతుందని చెప్పారు. ప్రధాని ఇచ్చిన పిలుపుపై యువతలో ఆలోచన రావాలని అలానే మోదీ ప్రకటించిన పొదుపు చర్యలను ప్రతి ఒక్కరూ పాటించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఒకట్రెండు రోజుల్లో దీనిపై ప్రభుత్వ పరంగా ఓ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. యుద్ధ పరిస్థితుల వల్ల దేశంపై పలు విధాలుగా భారం పడుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు పౌరులు కూడా బాధ్యతగా ఉండాలని సూచించారు. పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించడం ద్వారా విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందని వివరించారు. అలానే బంగారం ఉత్పత్తి ప్రాజెక్టు రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కాబోతోందని సీఎం వెల్లడించారు.

# వైద్యఆరోగ్యశాఖ ప్రక్షాళన...

## 51 మంది డిస్మిస్, 33 మందికి మెమోలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ మంత్రి సత్యకుమార్ యాదవ్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన వైద్య పరికరాల కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో, వీటిపై సమగ్ర విచారణకు ఆయన ఆదేశించారు. ప్రజారోగ్యంతో ముడిపడి ఉన్న శాఖలో అక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వైద్య పరికరాల సేకరణలో ఇకపై ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండకూడదని మంత్రి హెచ్చరించారు. కొనుగోళ్ల ప్రక్రియలో సమగ్ర సంస్కరణలు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. టెండర్ల దగ్గర నుండి డెలివరీ వరకు ప్రతి దశలోనూ పారదర్శకత ఉండాలని, దీని కోసం అత్యాధునిక విధానాలను అమలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడడమే లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. శాఖలోని క్షేత్రస్థాయి సిబ్బంది పడుతున్న ఇబ్బందులపై మంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపారు. వైద్య సిబ్బందికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సర్వీసు పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్యదర్శి సౌరభ్ గౌరవ్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగులు ఆందోళన చెందకుండా, వారి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, దీనివల్ల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. త్వరలో చేపట్టబోయే సాధారణ బదిలీల ప్రక్రియపై మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. బదిలీలు ఎటువంటి పైరవీలకు తావులేకుండా, అత్యంత సజావుగా సాగాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేలా బదిలీల షెడ్యూల్ రూపొందించాలని, ఈ ప్రక్రియలో ఎక్కడా చిన్నపాటి అవాంతరాలు కూడా ఎదురుకాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

**సొంత వ్యాపకాలతో డ్యూటీలకు గైర్హాజరు**

మరో వైపు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల్లో పనిచేస్తున్న 51 మంది వైద్యులను విధుల నుంచి తొలగించినట్లు మంత్రి తెలిపారు. వీరిలో 8 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారని పేర్కొన్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్ ప్రకారం ఏడాదికిపైగా విధులకు గైర్హాజరవుతున్న వారిని ఉద్యోగానికి రాజీనామా చేసినట్లుగా పరిగణించి చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. అయితే నేరుగా చర్యలు తీసుకోకుండా ముందుగా సంజాయిషీ నోటీసులు ఇచ్చి సమయం కూడా ఇచ్చామని వివరించారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో చివరకు తొలగింపు చర్యలు తీసుకున్నామన్నారు. విధుల నుంచి తొలగించిన వారిలో కొందరు చాలా కాలంగా ఆస్పత్రులకు రాకపోవడం బయటపడింది. ఆంధ్ర వైద్య కళాశాలకు చెందిన ఓ అసోసియేట్ ప్రొఫెసర్ 2020 ఫిబ్రవరి నుంచి విధులకు హాజరుకావడం లేదని అధికారులు గుర్తించారు. మరికొందరు 2022 నుంచి కూడా విధులకు దూరంగా ఉన్నట్లు తేలింది. ట్యూటర్లలో ఒకరు ఏకంగా ఏడేళ్లుగా విధులకు రాకపోవడం సంచలనంగా మారింది. కడప, అనంతపురం, ఒంగోలు, తిరుపతి, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, నెల్లూరు, మార్కాపురం ప్రభుత్వ వైద్య కళాశాలలకు చెందిన వైద్యులు ఈ జాబితాలో ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. కొందరు వైద్యులు సొంత వ్యాపకాలు, ప్రైవేట్ ప్రాక్టీసులు చూసుకుంటూ ప్రభుత్వ విధులకు దూరంగా ఉన్నట్లు గుర్తించారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. రెగ్యులర్ నియామకాల ద్వారా ప్రభుత్వ సేవల్లో చేరినప్పటికీ.. కొందరు ఆస్పత్రులకు రాకుండా వేతనాలు పొందుతున్నారన్న ఫిర్యాదులు చాలా కాలంగా వస్తున్నాయి. దీనివల్ల బోధనాసుపత్రుల్లో వైద్య సేవలు దెబ్బతింటున్నాయని ప్రభుత్వం భావించింది. ప్రత్యేకంగా మెడికల్ కాలేజీల్లో అధ్యాపకుల కొరత కారణంగా విద్యార్థులు, రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నివేదికలు రావడంతో ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. వైద్యులు విధులకు హాజరుకాకపోవడంపై మంత్రి సీరియస్ కావడంతో డీఎంఈ అధికారులు పూర్తి స్థాయి తనిఖీలు చేపట్టారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి హాజరు వివరాలు తెప్పించారు. ఎవరు ఎంతకాలంగా విధులకు దూరంగా ఉన్నారు? ఎవరికి నోటీసులు ఇచ్చారు? ఎవరెవరు స్పందించారు? అనే అంశాలపై ప్రత్యేక జాబితా సిద్ధం చేశారు. తర్వాత నిబంధనల ప్రకారం తొలగింపు ప్రక్రియ చేపట్టారు. మరో ముగ్గురు ప్రొఫెసర్లపై కూడా చర్యలు ప్రస్తుతం తొలగించిన 51 మందిలో ప్రొఫెసర్లు లేరు. అయితే దీర్ఘకాలంగా విధులకు దూరంగా ఉన్న ముగ్గురు ప్రొఫెసర్లపై కూడా త్వరలో చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మొత్తం ఐదుగురు ప్రొఫెసర్లు దీర్ఘకాలంగా గైర్హాజరైనట్లు గుర్తించగా.. నోటీసుల తర్వాత ఇద్దరు తిరిగి విధుల్లో చేరినట్లు సమాచారం. మిగిలిన ముగ్గురిపై చర్యలకు రంగం సిద్ధమవుతోందిఇంకా ఏడాది పూర్తి కాకపోయినా దీర్ఘకాలంగా విధులకు రాని మరో 33 మంది వైద్యులకు ఛార్జిమెమోలు జారీ చేశారు. వీరిలో ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, 31 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారు. ఇప్పటికే 11 మంది వైద్యులు నోటీసుల తర్వాత తిరిగి విధుల్లో చేరినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వారు కూడా వెంటనే హాజరుకాకపోతే.. ఏడాది గడువు దాటిన తర్వాత వారిపైనా ఉద్వాసన చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. "బాధ్యతారాహిత్యాన్ని ఉపేక్షించం" విధుల నిర్వహణలో అలక్ష్యం, నిర్లక్ష్యం సహించబోమని మంత్రి సత్యకుమార్ యాదవ్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యులు ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉంటారని.. ఇష్టానుసారంగా విధులకు దూరంగా ఉండటం తీవ్రమైన విషయం అని పేర్కొన్నారు. "ప్రభుత్వ సేవలో ఉంటూ విధులకు హాజరుకాకపోవడం అనేది చిన్న విషయం కాదు. రోగులకు నష్టం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? బాధ్యతారాహిత్యాన్ని ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితి లేదు" అని మంత్రి స్పష్టం చేశారు. ఒకవైపు గైర్హాజరు వైద్యులపై చర్యలు తీసుకుంటూనే.. మరోవైపు ఖాళీల భర్తీపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది. జీరో వేకెన్సీ పాలసీ కింద వెంటనే నియామకాలు చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటోంది. బోధనాసుపత్రుల్లో వైద్యులు, అధ్యాపకుల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పలు పోస్టుల భర్తీ ప్రక్రియ వేగవంతం చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ తాజా చర్యలతో బోధనాసుపత్రుల్లో డ్యూటీలకు గైర్హాజరు అయ్యే వైద్యుల్లో ఆందోళన మొదలైనట్లు తెలుస్తోంది. ఇకపై విధులకు దుమ్మా కొడితే కఠిన చర్యలు తప్పవన్న సంకేతాన్ని ప్రభుత్వం స్పష్టంగా ఇచ్చిందని వైద్య వర్గాలు భావిస్తున్నాయి.

# మురిగిపోతున్న కేంద్రనిధులు

**విజయవాడ :** కేంద్ర నిధులను సకాలంలో వినియోగించకపోవటంతో ఏపీ భారీగా నష్టపోయింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రాయోజిక పథకాల ద్వారా కేంద్రం ఏపీకీ రూ.15031 కోట్లు కేటాయించింది. అయితే ఇందులో కేవలం 9980 కోట్లు మాత్రమే వినియోగించుకున్నారు. సకాలంలో సక్రమంగా వినియోగించుకోకపోవటంతో రూ.5000 కోట్లకుపైగా నిధులు మురిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ శాఖలు కేంద్ర నిధులను సకాలంలో వినియోగించుకోవాలని ప్రభుత్వం అధికారులకు స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించుకోకపోవటంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారీగా నష్టపోయింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రాయోజిక పథకాలు (సీఎస్ఎస్) కింద అందిన నిధులలో సక్రమంగా వినియోగించని కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూ.5000 కోట్లకు పైగా కోల్పోయింది. ఈ నేపథ్యంలో కేంద్ర నిధులను సకాలంలో వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖలు, జిల్లా యంత్రాంగాలను ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగించటంపై దృష్టి పెట్టాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రటరీలను ఆదేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం 79 పథకాల కింద రాష్ట్రానికి రూ.15,031 కోట్లు కేటాయించింది. అయితే ఇందులో కేవలం ద

రూ. 9980 కోట్లను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంది. 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి రూ.15,031 కోట్లు కేటాయించిందన్న ఏపీ ఆర్థికశాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్.. ఇందులో రూ. 11,465 కోట్లు విడుదల చేసిందన్నారు. కేంద్రం చేసిన మొత్తం కేటాయింపులో దాదాపు 76 శాతానికి సమానంగా వెల్లడించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా నిధులు సకాలంలో విడుదలైనప్పటికీ, రాష్ట్రం కేవలం రూ. 9,980 కోట్లను మాత్రమే వినియోగించుకోగలిగిందని.. పలు పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిధుల గడువు ముగిసిందని వివరించారు. బడ్జెట్ అంచనాల్లో మార్పులు, నాలుగో త్రైమాసికంలో నిధులు విడుదల కాకపోవటం, కొన్ని శాఖలలో తక్కువగా నిధుల వినియోగం, కేంద్రానికి పంపించిన బిల్లుల తిరస్కరణ వంటి కారణాలతోనే నిధులు కోల్పోయినట్లు వెల్లడించారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని.. ఇలాంటి లోపాలు జరగకూడదని అధికారులను హెచ్చరించారు. అలాగే, ఖర్చులను నిశితంగా పర్యవేక్షించడం, బిల్లులను సకాలంలో సమర్పించడం తప్పనిసరని స్పష్టం చేశారు. ఇక నిధుల వినియోగంలో న్యాయ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖలు, ఉన్నత విద్య విభాగం ముందున్నాయి. జిల్లాల సంగతికి వస్తే అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాలు 99 శాతం నిధుల వినియోగంతో అన్నింటి కంటే ముందున్నాయి. ఇక అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ఏలూరు జిల్లాలు

నిధుల వినియోగంలో వెనుకబడ్డాయి. పెండింగ్‌లో ఉన్న నిధులలో అధిక భాగం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ప్రధాన మంత్రి పోషణ, అంగన్‌వాడీ సంబంధిత పథకాలకు చెందినవేనని ఏపీ ఆర్థికశాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్ తెలిపారు. మార్చి 2026 చివరి వారంలో సమర్పించిన రూ. 828 కోట్ల విలువైన బిల్లులు సాంకేతిక లోపాల కారణంగా, కేంద్ర మంత్రిత్వ శాఖలలో నిధుల కొరత వల్ల తిరస్కరించారని వివరించారు.

## వార్షికాదాయం రూ.10 లక్షలు దాటితే నో గ్యాస్ సబ్సిడీ!

-మొదటిపేజీ తరువాయి
కంపెనీలు షాక్ ఇచ్చేలా ఉన్నాయి. కొన్ని రోజులుగా పన్ను వర్తించే వార్షికాదాయం రూ. 10 లక్షలు దాటిందని, దీంతో మీరు ఎల్పీజి సబ్సిడీకి అర్హులు కాదంటూ ఇండేన్, హెచ్?పీసీఎల్? వంటి ఆయిల్ కంపెనీల పేరుతో గ్యాస్ వినియోగదారుల ఫోన్లకు ఎస్ఎంఎస్‌లు వస్తున్నాయి. ఆయిల్ కంపెనీలు ఫోన్‌లకు పంపిన మెసేజ్‌లపై ఏడు రోజులలోగా వివరణ ఇవ్వకపోతే గ్యాస్ సబ్సిడీని నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నాయి. ఓ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ (ఓఎంసీ) నుంచి పలువురు గ్యాస్ వినియోగదారులకు గ్రీవెన్స్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలనీ, లేదంటే 1800233555 టోల్‌ఫ్రీ నంబరును సంప్రదించాలని మే 10 నుంచే మెసేజ్‌లు వస్తున్నాయి. కుటుంబంలో ఎవరికైనా పన్నువర్తించేలా వార్షికాదాయం రూ. పది లక్షల దాటితే గ్యాస్ సబ్సిడీకి అర్హులు కాదని అది చెబుతుంది. ఒకవేళ మీ కుటుంబ వార్షికాదాయం రూ.10 లక్షలు లేకపోతే మీరు ఇదే టోల్?ఫ్రీ నంబరును సంప్రదించవచ్చు. మీ సమస్యను చెప్పవచ్చు. అపుడు మీ గ్యాస్ సబ్సిడీకీ అర్హత కోల్పోరు.

**ఆదాయపు పన్ను చెల్లించేవారికి సబ్సిడీ నిలిపివేత**

పశ్చిమాసియాలోని యుద్ధం వల్ల ఇతర దేశాల నుంచి జరిగే గ్యాస్ సరఫరాపై ప్రభావం పడింది. దీనివల్ల కమర్షియల్ గ్యాస్? ధరను మే 1 నుంచి ఆయిల్? మార్కెటింగ్ కంపెనీలు రూ.993 పెంచాయి. ఇలా 2026లో మొత్తం మూడుసార్లు పెంచాయి. పెరుగుతున్న నష్టాలను తగ్గించడానికి గ్యాస్ గృహ వినియోగదారుల్లో మొదట్లో ఆదాయపు పన్ను చెల్లించేవారికి సబ్సిడీని నిలిపివేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం వినియోగదారులకు డొమెస్టిక్ గ్యాస్? సిలిండర్లపై రూ. 40 సబ్సిడీ అందిస్తోంది.

**నేరుగా సబ్సిడీని ఆపేసేలా చర్యలు**

సబ్సిడీ నిలిపివేయడానికి ఓఎంసీలు ఐటీ రికార్డులను ఆధారంగా చేసుకుంటున్నాయి. గతంలో కేంద్ర ప్రభుత్వం "గివ్ ఇట్ అప్" పేరుతో స్వచ్ఛందంగా వారే గ్యాస్ సబ్సిడీని వదులుకోవాలని కోరింది. దీనికి పలువురు సహకరించి సబ్సిడీని వదులుకున్నారు. అయితే ప్రస్తుతం ఆయిల్ కంపెనీలే నేరుగా సబ్సిడీని ఆపేసేలా చర్యలు తీసుకుంటున్నాయి.

**వీరి రేషన్‌కార్డులు తొలగింపు**

కేంద్ర ప్రభుత్వం కొంతకాలం క్రితమే ఆదాయపు పన్ను చెల్లిస్తూ రేషన్? పొందుతున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఆదాయపు పన్ను చెల్లించే సమాచారాన్ని రేషన్?కార్డుదారుల ఆధార్ సంఖ్య, ఈకేవైసీ వివరాలతో విశ్లేషిస్తోంది. దీనితోపాటు ఆదాయపు పన్ను చెల్లించేవారి రేషన్?కార్డులను తొలగించే ప్రక్రియను మొదలుపెట్టింది. ప్రస్తుతం డొమెస్టిక్ గ్యాస్?లో సబ్సిడీని తీసే ప్రక్రియను ప్రారంభించింది.

**గ్యాస్ అందుబాటులో లేక ఇబ్బందులు**

కమర్షియల్ గ్యాస్ కొనుగోలు చేసే స్థోమత లేక చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారాన్ని మూసివేసుకోవడమే మార్గంగా భావిస్తున్నారు. కొందరు ఇప్పటికే దుకాణాలు మూసేశారు. గ్యాస్?ను అధిక ధరలకు కొనుగోలు చేయలేక ప్రైవేటు హాస్టల్స్ యజమానులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పీజీ హాస్టల్స్?లో కట్టెల పొయ్యిపైనే వంటలు చేయాలని యజమానులు భావిస్తున్నారు.

**టిఫిన్‌లపై అధిక వసూలు**

గ్యాస్ కొరత కారణంగా దోశ, ఇడ్లీ, వడలపై అదనంగా రూ. 5 నుంచి రూ.10 వరకు ఎక్కువ నగదును వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితికి ఒక్క టిఫిన్?కే రూ.45 నుంచి 50 ఖర్చు అవుతున్నాయి. టిఫిన్‌ల ధరలకు సామాన్య ప్రజలు బతకడం చాలా కష్టంగా ఉంది. కొన్ని కాలేజీలు, యూనివర్సిటీల్లో మెస్ ఛార్జీలు పెంచడం వల్ల నగదు ఇబ్బందిగా ఉంది విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఇలాగే కొనసాగితే చదువులు ఇక ముందుకు కొనసాగలేవంటూ వాపోతున్నారు.

## బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని సైబర్ నేరాలు అరికట్టాలి

-మొదటిపేజీ తరువాయి
నుంచి 1930 టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదులు వచ్చినట్టు అధికారులు వివరించారు.

**ఆర్థిక, సైబర్ నేరాలపై చర్యలు**

ప్రస్తుతం ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ అతిపెద్ద ఆర్థిక నేరంగా మారిందని సీఎం దృష్టికి తెచ్చారు. ఏపీలో ఇప్పటి వరకూ సైబర్, ఆర్థిక నేరాల్లో 652 కోట్ల మేర కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. సీఐడీ సైబర్ క్రైమ్ విభాగం- బ్యాంకర్లతో కలిసి 116 కోట్ల పైచిలుకు మొత్తాన్ని సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా కాపాడగలిగామని చెప్పారు. పిషింగ్, విషింగ్, క్రెడిట్, డెబిట్ కార్డు మోసాలు, ఆన్ లైన్ లోన్ ఫ్రాడ్స్ సహా డిజిటల్ అరెస్టుల్లో బాధితులు సొమ్మును కోల్పోతున్నట్టు వెల్లడించారు. బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని సైబర్ నేరాలను అరికట్టేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో నివారణకు మరిన్ని చర్యలను తీసుకోవాలని సైబర్ నేరాలపై సాధారణ ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సీఎం పేర్కొన్నారు. సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణ కోసం రాష్ట్ర స్థాయిలో సీఐడీ సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ పని చేస్తోందని అధికారులు సీఎంకి వివరించారు. విజయవాడ, విశాఖ, తిరుపతిలలో సైబర్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఈ సమీక్షకు మంత్రి పయ్యావుల కేశవ్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజిత్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్?లు హాజరయ్యారు. సమీక్షలో ఏపీ ఫోరెన్సిక్స్ సలహాదారు కెపీసీ గాంధీ, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, రాష్ట్రంలోని వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్, బియ్యం అక్రమ రవాణా, పెట్రోల్ నిల్వలపై నిఘా ఉంచాలి

-మొదటిపేజీ తరువాయి



అధికంగా ఉన్నా యని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల 5 వేలకు పైగా బుకింగ్స్ పెండింగ్‌లో ఉండటంపై అసహనం వ్యక్తం చేస్తూ, బాధ్యులైన డిస్ట్రిబ్యూటర్లపై అవసరమైతే సస్పెన్షన్ వేటు వేయాలని ఆదేశించారు.

**అక్రమ రవాణాపై పీడీ యాక్టు**

గ్యాస్ బుక్ చేసిన 4 నుంచి 5 రోజుల్లోనే వినియోగదారుడి ఇంటికి సిలిండర్ చేరేలా యంత్రాంగం పనిచేయాలన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి జిల్లాలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. గోదాములు, రేషన్ దుకాణాల నుంచే బియ్యం పక్కదారి పడుతున్నట్లు సమాచారం ఉందని, అక్రమాలకు పాల్పడే డీలర్లు, ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జిలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కేవలం 6ఏ కేసులు మాత్రమే కాకుండా, పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని అక్రమ రవాణా మాఫియాపై పీడీ యాక్టు నమోదు చేయాలని ఆదేశించారు.

**సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం**

పెట్రోల్ బంకుల వద్ద కృత్రిమ కొరత సృష్టించకుండా నిత్యం తనిఖీలు నిర్వహించాలని మంత్రి అధికారులకు సూచించారు. బంకుల్లో నిల్వలు ఉన్నాయని తెలిపేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించి ప్రజల్లో ధైర్యం నింపాలని అన్నారు. బల్క్ అమ్మకాలు, అక్రమ లావాదేవీలపై నిఘా ఉంచాలని, సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేసే వారిపై పోలీసుల సాయంతో చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొన్ని జిల్లాల్లో నాణ్యత లేని సరుకులు సరఫరా అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ కంఠ మహేశ్వరస్వామి కల్యాణం







బోనాలు సమర్పిస్తున్న మహిళలు.

వలిగొండ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న మాదాపురం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.బుధవారం మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి సురమాంబదేవి,శ్రీ వనంఎల్లమ్మ తల్లి, వనం మైసమ్మతల్లి దేవతల ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో మహిళలు డబ్బు చప్పుల్ల శివసత్తుల పూనకాలతో శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయం వద్ద పెద్ద ఎత్తున బోనాలతో వెళ్లి నైవేద్యం సమర్పించారు.ఉదయం నుంచే స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గౌడ కులస్థులు మోకు ముస్తాదులకు పూజలు నిర్వహించారు.స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు మాందాపురంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో రావడంతో గ్రామంలో సందడి నెలకొంది..ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దంతూరి యాదమ్మ అంజనేయులు గౌడ్.మండల నాయకులు గ్రామ నాయకులు గౌడ సంఘం సభ్యులు కుల బాంధవులు భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి...



**జోగులాంబ గద్వాల పెన్ సత్తా ప్రతినిధి మే 13,**దివ్యాంగులకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉపకరణాల వినియోగంపై అవగాహన అవసరం.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

దివ్యాంగులకు విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాక వారి సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా సమగ్ర శిక్ష, అల్మికో సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గద్వాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ శిబిరంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులు వారి పనులు వాళ్ళు చేసుకునేందుకు వీలుగా ఉపకరణాలు దోహదపడతాయన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక అవసరాలు గల తమ పిల్లలకు సహకరించి, బాగా చదివిస్తే దివ్యాంగుల కోటాలో త్వరగా ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఇచ్చిన ఉపకరణాల వినియోగంపై సంబంధిత అధికారులు అవగాహన కలిగించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు చిన్నారులకు కలెక్టర్ చేతుల మీదుగా ఉపకరణాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డిఇఓ విజయలక్ష్మి, ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర్ గౌడ్, సెక్టోరియల్ అధికారి కగ్రెప్ప, ఆల్మికో సంస్థ ప్రతినిధులు సోనీ కుమారి, శోభిత్ ద్వివేది, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి...







**జోగులాంబ గద్వాల పెన్ సత్తా ప్రతినిధి మే 13,**దివ్యాంగులకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉపకరణాల వినియోగంపై అవగాహన అవసరం.
జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
దివ్యాంగులకు విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాక వారి సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా సమగ్ర శిక్ష, అల్మికో సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గద్వాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ శిబిరంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులు వారి పనులు వాళ్ళు చేసుకునేందుకు వీలుగా ఉపకరణాలు దోహదపడతాయన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక అవసరాలు గల తమ పిల్లలకు సహకరించి, బాగా చదివిస్తే దివ్యాంగుల కోటాలో త్వరగా ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఇచ్చిన ఉపకరణాల వినియోగంపై సంబంధిత అధికారులు అవగాహన కలిగించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు చిన్నారులకు కలెక్టర్ చేతుల మీదుగా ఉపకరణాలను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో డిఇఓ విజయలక్ష్మి, ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర్ గౌడ్, సెక్టోరియల్ అధికారి కగ్రెప్ప, ఆల్మికో సంస్థ ప్రతినిధులు సోనీ కుమారి, శోభిత్ ద్వివేది, తదితరులు పాల్గొన్నారు.

# 'డబుల్ ఇంజిన్' అంటే పేపర్ల లీకేజీయేనా?

- కేంద్రం అసమర్థతకు 'నీట్' కుంభకోణమే నిదర్శనం
- కూసుమంచి మండలం జీళ్లచెరువు క్లస్టర్ ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి గర్జన



**కూసుమంచి పెన్ సత్తా ప్రతినిధి మే 13,:** కేంద్రంలోని బీజేపీ సర్కార్ తన అసమర్థతతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అభివృద్ధి చేయడం కాదు.. పేపర్లు లీక్ చేసి నిరుద్యోగుల గొంతు కోయడమేనా? అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్లచెరువులో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

**కేంద్రానిది కళ్లుండి చూడలేని తనం!**

నీట్ పరీక్షా పత్రాల లీకేజీపై మంత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పరీక్షకు 42 గంటల ముందే పేపర్లు బయటకు రావడం దారుణమన్నారు. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది మన రాష్ట్రంలో 70 వేల మంది విద్యార్థులు ఈ కుంభకోణం వల్ల రోడ్డున పడ్డారని అవేదన వ్యక్తం చేశారు. కేంద్రం మాత్రం ఏమీ ఎరుగనట్లు నాటకమాడుతోందని విమర్శించారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

**నాడు దొరల పాలనలోనూ...**

తెలంగాణలో గత పదేళ్ల 'దొరల పాలన'లో జరిగిన అన్యాయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రూప్-1 నుంచి గ్రూప్-4 వరకు అన్ని పేపర్లూ లీక్ అయ్యాయన్నారు. ఆనాటి ప్రభుత్వ మంత్రుల పీఏలే జిరాక్స్ సెంటర్లలో పేపర్లు అమ్మారని ఆరోపించారు. ఆనాడు ఇంటర్ ఫలితాల తారుమారు వల్ల 28 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే నియామక సంస్థలను ప్రక్షాళన చేసి, పారదర్శకంగా 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు.

**ప్రజా దర్బార్‌లో అర్జీల వెల్లువ**

జీళ్ళచెరువు క్లస్టర్ పరిధిలోని 13 గ్రామ పంచాయతీల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి మంత్రి పొంగులేటి జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, భూ సమస్యలపై వచ్చిన వినతులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. న్యాయమైన ప్రతి సమస్యను 100 శాతం పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

## నాణ్యమైన ధాన్యం సత్వరమే కొనుగోలు చేయాలి...



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి
- సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలి
- ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి
- పాలేరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం / పాలేరు పెన్ సత్తా ప్రతినిధి మే 13,**
కొనుగోలు కేంద్రానికి వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.

పాలేరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి లతో కలిసి కోనుగోలు ప్రక్రియ, కేంద్రాల్లో రైతులకు అందిస్తోన్న మౌళిక వసతులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. టోకెన్ విధానం అమలులో ఉందా అనే అంశాన్ని పర్యవేక్షిస్తూ, నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని, టోకెన్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేస్తున్నారా, గోనె సంచులు సరిపడా అందుబాటులో ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటి కప్పుడు రికార్డ్ చేసి కొనుగోలు చేయాలని అన్నారు. మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

రైతుల ధాన్యాన్ని సమయానికి తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులను ఎక్కువ సేపు వేచి ఉండే పరిస్థితులు రాకుండా కాంటాలు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు.

కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మొదలైన మౌళిక వసతుల ఏర్పాటు పకడ్బందీగా ఉండాలని అన్నారు. త్రాగు నీరు, వేసవి కాలం దృష్టా ఓఆర్ఎస్ ప్యాకెట్ లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ట రవాణా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ ఇచ్చార్జ్ మేనేజర్ సునీల్ రెడ్డి, డిఆర్డీవో శ్రీరాం, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, కూసుమంచి తహసీల్దారు సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుడాచైర్మన్ దుర్గా ప్రసాద్ ని కలిసిన మండల నాయకులు



**చింతకాని పెన్ సత్తా ప్రతినిధి మే 13,ప్రతినిధి.**జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు.. ఇటీవల సుడా చైర్మన్ గా నియమితులైన సందర్భంగా..పువ్వాళ దుర్గాప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ కార్యదర్శి కొప్పుల గోవిందరావు, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, చింతకాని మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కూరపాటి తిరీష,తదితరులు

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా

జిల్లా పరిషత్ హైస్కూల్ చిన్న మండవ.

**చింతకాని పెన్ సత్తా ప్రతినిధి మే 13,** నేడు (ది 14 05.3026)మన ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం (ౡవీ )ఉదయం 9 గంటలకు ఉన్నది.దీనిలో చర్చించే అంశాలు

1) ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట గురించి
2) బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడం
3) ప్రైవేట్ స్కూల్ కు వెళుతున్న విద్యార్థులను గుర్తించి మన పాఠశాలలో చేర్పించడం .
4) పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం
5) పదవ తరగతి విద్యార్థులకు ౧.జ,ౡఖణ్డజూచీణఖజు అందజేయబడును విద్యార్థులు తమ తల్లిదండ్రులను తప్పనిసరిగా తీసుకొని రాగలరు
6) పదవ తరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను అభినందించడం కూడా జరుగుతుంది ఇంకా పాఠశాల అభివృద్ధికి సంబంధించిన ఇతర విషయాలను చర్చించడంజరుగుతుంది

కాబట్టి విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు విద్యాభిమానులు హాజరై ౡవీ విజయవంతం చేయగలరని మనవి

పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది ఐ చాౡజ చైర్మన్

# జీసీసీ చైర్మన్ కిడారి వివాహానికి హాజరైన మంత్రి లోకేష్.



● భారీగా తరలివచ్చిన జనం.



**పాడేరు/అల్లూరి జిల్లా పెన్ సత్తా ప్రతినిధి మే 13,** రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం అల్లూరి జిల్లా పాడేరులో పర్యటించారు. లోకేష్ అమరావతి నుంచి నేరుగా హెలికాప్టర్లో పాడేరు మండలం లగిస పల్లి పేడ్ వద్ద దిగారు.మంత్రి లోకేష్ కు గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి కలెక్టర్ నిషాంతి ఎస్పీ బర్గర్ స్వాగతం పలికారు. జిల్లాలోని టిడిపి నాయకులు శ్రేణులు కలిశారు.మంత్రి లోకేష్ నేరుగా జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ వివాహ మహోత్సవానికి హాజరయ్యారు.పెల్లి పీటల పై ఉన్న వధూవరులను ఆయన ఆశీర్వ దించారు.అనంతరం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. మంత్రి లోకేష్ పర్యటనకు 67 ఆర్టీసీ బస్సుల్లో జన సమీకరణ చేశారు.వచ్చిన జనంతో లగిసపల్లి ప్రాంతం సందోహంగా మారింది.లోకేష్ గిరిజనులతో ముచ్చటించారు పలువురు గిరిజన మహిళలతో సెల్ఫీలు దిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.రోడ్లు పాఠశాల భవనాలు పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గిరిజన యువత ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని ఆయ న పిలుపునిచ్చారు. సమావేశ అనంతరం మంత్రి లోకేష్ హెలికాప్టర్లో తిరిగి రాజధానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు చోద్యం చూస్తున్న అధికారులు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా ప్రతినిధి మే 13,**చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో నేషనల్ హైవే రోడ్డుకు ఆనుకొని అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు ఊపు అందుకున్నయి అక్రమ నిర్మాణాలను ఆపాల్సిన అధికారులు ఇవేమీ మాకు తెలవదు అన్నట్టుగా వ్యవహరిస్తున్న అధికారుల తీరు ఆశ్చర్యం కలిగిస్తుంది. రోడ్లమీదనే ఇసుక పోసి పనులు నిర్వహిస్తున్న చోద్యం చూస్తున్న అధికారులు ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు అని నిలదీస్తున్న ప్రజలు. షాపింగ్ కాంప్లెక్స్ లాకు అనుమతులు లేకుండా దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారు. పార్కింగ్ కు స్థలం లేకుండా నిర్మాణాలు చేపడితే కట్టే షాపింగ్ లకు వాహనాల తో కొనుగోలుదారులు వచ్చినప్పుడు పార్కింగ్ స్థలం లేక అనేక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు తరచూ చూస్తూనే ఉన్నాం. అసలు అనుమతులు లేని నిర్మాణాలను ఆపాలని ఏ ఒక్క అధికారి కూడా అనిపించకపోవడం దురదృష్టకరం. పార్కింగ్ స్థలాలు లేక రోడ్లమీదనే ద్విచక్ర వాహనాలు కార్లు పెట్టుకుంటే వాటి వెనకాలే ట్రాఫిక్ వారు వచ్చి ఫోటో తీసి ఫైన్ వేయడం జరుగుతుంది. ఏదో కొందామని వచ్చి వెళ్లిన వారికి మెసేజ్ రూపంలో రాంగ్ పార్కింగ్ చలానా వస్తుంది. అక్రమ నిర్మాణాలు చేస్తుంటే అధికారులు మాత్రం పట్టించుకోరు చలానాలు మాత్రం కొడతారు. షాపింగ్ ల ముందు పార్కింగ్ స్థలాలు లేక రోడ్లమీదనే పార్కింగ్లో చేసే పరిస్థితి కనిపిస్తుంది. అలా పార్కింగ్ చేసిన వాహనాలకు చలానాలేస్తారు ఏదేమైనా నష్టపోయేది వాహనదారులు మాత్రమే. పార్కింగ్ స్థలం లేని వాటికి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా అడ్డుపడాల్సిన అధికారులు మౌనంగా వ్యవహరిస్తుండడం తో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలా రోడ్లను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిని అదుపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అధికారులు ఏం చేస్తారు వేచి చూడాలి.

## దళిత రత్న అవార్డు అందుకున్న రత్నకుమారి

- అవార్డు అందించిన దాసరి కేశవులు
- కరోనా మహమ్మారి సమయంలో పేదలకు అందించిన సేవలే..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా ప్రతినిధి మే 13,**ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి సమయంలో తనకు ఏమైనా పరవాలేదు అనుకోని వేలాదిమంది ప్రజలకు తన వంతు కర్తవ్యంగా భావించి సేవలు అందించిన కరిశ రత్నకుమారి కి దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది. మంగళవారం అంబేద్కర్ సంఘాల జాతీయ లీగల్ అడ్వైజర్ దాసరి చెన్నకేశవులు చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. సేవే లక్ష్యం అనుకొని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తన వంతు కర్తవ్యం గా సేవలందిస్తూ సమాజానికి చేయూతనిస్తూ సామాజిక చైతన్యం కోసం, సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన రత్నకుమారి . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సమాజసేవ లక్ష్యంగా పనిచేసిన కొంతమందిని దళిత రత్న అవార్డును ఎంపిక చేయడం జరిగింది. ఈ క్రమంలోనే సిపిఐ పార్టీకి అనుబంధంగా ఉన్న యన్, యఫ్,ఐ,డబ్ల్యూ మహిళా సమాఖ్య నాయకురాలు గా పనిచేస్తూ ఎంతోమంది బడుగు బలహీన వర్గాల ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందించిన రత్నకుమారికీ దళిత రత్న అవార్డు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ దళిత రత్న అవార్డుకు తనను ఎంపిక చేయడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాల మహానాడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాల్వంచ బొల్లోరు గూడెంలో హృదయ విదారక ఘటన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా ప్రతినిధి మే 13,**పాల్వంచ బొల్లోరు గూడెంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. పసికందు మృతదేహాన్ని వీధి కుక్కలు తల భాగం పీక్కుతింటున్న దృశ్యాలను గమనించిన స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

స్థానికులు వెంటనే కుక్కలను తరిమివేయగా అవి అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. ఘటనను చూసిన ప్రజలు షాక్‌కు గురై వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలిస్తూ దర్యాప్తు ప్రారంభించారు. పసికందు వివరాలు, ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది. స్థానికులు, పోలీసు సిబ్బంది ఘటన స్థలంలో ఉన్నారు.

# బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను నివారించడం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్




- వీడియో కాన్ఫెరెన్స్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా ప్రతినిధి మే 13,**రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక దృష్టి సారించిన తెలంగాణ రాష్ట్ర డిజిపి సి.వి.ఆనంద్ ఐపిఎస్ బుధవారం జిల్లా స్థాయి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అన్ని జిల్లాల ఎస్పీలు,పోలీస్ కమిషనర్లు, అదనపు డీసీపీలు,ఏసీపీ/డిఎస్పీ లు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిజిపి గారు మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణం లో, పరస్పర సహకారంతో జరుపుకునేలా పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రార్థనా స్థలాలు, ఈద్గాలు, మసీదులు, ప్రధాన రహదారులు,మార్కెట్ ప్రాంతాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.

పండుగ రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి,వాహన రాకపోకలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ముఖ్యంగా ఈద్గాల వద్ద పార్కింగ్ ఏర్పాట్లు ,ట్రాఫిక్ మళ్లింపులు,అత్యవసర సేవలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

సామాజిక మాధ్యమాల ద్వారా ఎలాంటి అసత్య ప్రచారాలు,రెచ్చగొట్టే పోస్టులు లేదా వదంతులు వ్యాప్తి చెందకుండా సైబర్ మానిటరింగ్‌ను మరింత బలోపేతం చేయాలని డిజిపి గారు సూశించారు. ఎలాంటి అనుమానాస్పద సమాచారం వచ్చినా వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

అంతేకాకుండా మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులతో ముందస్తుగా సమావేశాలు నిర్వహించి సామరస్య వాతావరణంలో పండుగను జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సున్నిత ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,సీసీ కెమెరాల పర్యవేక్షణతో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని పేర్కొన్నారు.ఇప్పటికే ఏర్పాటు చేసిన చెక్పోస్టులలో 24/7 సిబ్బంది విధులు నిర్వహించాలని,పోలీస్ సిబ్బంది, మునిసిపల్ అధికారులు,రెవెన్యూ అధికారులతో సమన్వయం పాటిస్తూ విధులు నిర్వహించాలని తెలిపారు.

పండుగ విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,ఎక్కడైనా చిన్న ఘటన జరిగినా వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని డిజిపి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఎస్పీ తో పాటు కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,భద్రాచలం డిఎస్పీ అరుణ్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,పాల్వంచ సీఐ సతీష్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు కన్నేబోయిన గోపియాదవ్ ని ఘనంగా సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**చింతకాని పెన్ సత్తా ప్రతినిధి మే 13,**చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ బాధ్యతలను అప్పగింత,చేసిన మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు.గోపి యాదవ్ కు ఘనంగా సన్మానం నిర్వహించిన మండల కాంగ్రెస్ కమిటీ.

అంబటి మాట్లాడుతూ.. 18 సంవత్సరాలుగా మండల అధ్యక్షుడిగా నా ప్రయాణం సాగిందని తెలియజేస్తూ మండలంలోని అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించానని. సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

అనంతరం బస్వాపురం కోదండ రామస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించిన కన్నెబోయిన గోపి యాదవ్

చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా న్నెబోయిన గోపియాదవ్.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి లిమల్లు భట్టి విక్రమార్కకి మరియు వారి సతీమణి మల్లు నందిని విక్రమార్కకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ --- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బాధ్యతను ఒక గౌరవంగా మాత్రమే కాకుండా ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం గా భావిస్తున్నామని తెలిపారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రజల్లో మరింతగా బలపడేలా కృషి చేస్తామని, ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

చింతకాని ప్రాంత అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం తమ ప్రధాన లక్ష్యమని, గ్రామస్థాయి ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటామని అన్నారు. యువతకు ప్రోత్సాహం, పేదలకు అండ, రైతులకు తోడుగా నిలబడటం ద్వారా కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందిస్తామని పేర్కొన్నారు.

అలాగే, పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిస్తూ, ఐక్యతతో ముందుకు సాగితేనే విజయాలు సాధ్యమని చెప్పారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా తమ పూర్తి శక్తిసామర్థ్యాలను వినియోగిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో... జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవింద రావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మాజీ జెడ్పిటి సభ్యురాలు కూరపాటి తిరీష, కాంగ్రెస్ నాయకుల తిరుపతి గోవిందరావు, కన్నెబోయిన సీతారామయ్య, మరీదు రామకృష్ణ,సేవదళ్ అధ్యక్షులు పర్సగని సతీష్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొర్లపాటి అంజి, షాజహాన్,కుక్కల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నేబోయిన గోపియాదవ్ ను ఘనంగా సన్మానించిన చిన్న మండవ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**చింతకాని పెన్ సత్తా ప్రతినిధి మే 13,**చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కన్నెబోయిన గోపియాదవ్.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి మరియు వారి సతీమణి మల్లు నందిని విక్రమార్కలికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల, జిల్లా నాయకులతో పాటు చిన్నమండవ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిమరీదు రామకృష్ణ గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, వార్డ్ నెంబర్ గుండ్ల కళ్యాణిరాము నిమ్మతోట ముత్తయ్య, మోచర్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు

## నీరు పేదలకు ఓవరం, ఇందిరమ్మ ఇళ్లు

- మండల్ అధ్యక్షులు వడ్ల నవీన్
- గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబా





**చేగుంట పెన్ సత్తా ప్రతినిధి మే 13,:**రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం ప్రత్యేకంగా 5 లక్షల నిధులతో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు ఈ రోజు చేగుంట మండలం చందాయిపేట్ గ్రామంలో లిదుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అదేశాల మేరకు లబ్ధిదారు నిరుడి పుష్ప లినూతన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం ప్రారంభించిన మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నాం.

అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందే వరకు మా కృషి కొనసాగుతుంది. ప్రజా పాలనలో పేదల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత అని అన్నారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్షుడు వడ్ల నవీన్, జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, చందాయిపేట్ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా, ఉపసర్పంచ్ నాగేష్ గుప్తా, పంచాయతీ సెక్రటరీ కృష్ణ,చేగుంట ఉపసర్పంచ్ రఫీ, మార్కెట్ డైరెక్టర్ లు మహమ్మద్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, గ్రామ సినియర్ నాయకులు దండు మహేష్, బాస్ రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో సర్పంచులకు అవగాహన కార్యక్రమం..



**చింతకాని పెన్ సత్తా ప్రతినిధి మే 13, ప్రతినిధి :**ప్రజా – పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల భాగంగా 11/5/2026 నుండి 17/05/2026 వరకు జరిగే విద్యా వారోత్సవాలలో భాగంగా13/5/2026 చింతకాని మండల విద్యా శాఖ అధికారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ లకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమమునకు వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు హాజరైనారు గ్రామంలోని పాఠశాలల పట్ల గ్రామ సర్పంచులు గా వారి కర్తవ్యాలను విధులను వివరించి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తమ వంతుగా తగు సహాయ సహకారాలు అందించి, రాబోయే నూతన విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు ఎక్కువగా వచ్చేలా ప్రోత్సహించాలని , పాఠశాలల అభివృద్ధి లో భాగం కావాలని కోరడం జరిగింది, వివిధ గ్రామాల నుండి విచ్చేసిన సర్పంచులు వారు ఆయా గ్రామాలలో పాఠశాలకు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సహాయ కార్యక్రమాలను చేపట్టబోయే పనులను గురించి వివరిస్తూ పాఠశాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పాఠశాల అభివృద్ధికి తోడ్పడతామని ఈ సమావేశం లో తెలియజేయడం జరిగింది ఈ సమావేశం లో హై స్కూల్ ప్రధానఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి..

- రవాణా, గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి
- మొక్కజొన్న కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయి పరిశీలన.
- రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా ప్రతినిధి మే 13,**జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని ఇల్లందు వ్యవసాయ కమిటీ, చల్లసముద్రం, టేకులపల్లి, బోడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి కొనుగోలు, నిల్వ, లోడింగ్, రవాణా ప్రక్రియలపై సమీక్ష నిర్వహించారు

మొదటగా ఇల్లందు వ్యవసాయ కమిటీ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడ నిల్వ ఉంచిన మొక్కజొన్న బ్యాగులు, కొనుగోలు వివరాలు, గోదాముల సామర్థ్యం, హమాలీల అందుబాటు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో 54 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ కమిటీ ప్రాంగణంలోని గోదాముల్లో సుమారు 3 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్నట్లు అధికారులు వివరించారు.

లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు గాను స్థానిక కూలీల ద్వారా అదనపు లోడింగ్ పనులు చేపడుతున్నామని అధికారులు కలెక్టర్‌కు తెలియజేయగా, రోజువారీ చెల్లింపులు వెంటనే చేపట్టి లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, నిల్వ స్థలాల కొరత నివారణకు గిరిజన భవనాలు, కళాశాలల ఫంక్షన్ హాల్స్ వంటి ప్రత్యామ్నాయ ప్రదేశాలను గుర్తించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

రవాణా ప్రక్రియ వేగవంతం చేసేందుకు ట్రాక్టర్లు, డీసీఎంలను కూడా వినియోగించుకోవాలని సూచించిన కలెక్టర్, రెండు రోజుల్లో లోడింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రేపల్లెవాడలోని చల్లసముద్రం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులు సరిపడా లారీలు అందుబాటులో లేకపోవడం, గన్ని బ్యాగుల కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ జిల్లా రవాణా శాఖ అధికారులతో మాట్లాడి తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే గన్ని బ్యాగుల కొరతపై డీఎం మార్క్ఫెడ్ అధికారులతో మాట్లాడి వెంటనే 50 వేల గన్ని బ్యాగులు సరఫరా చేయాలని సూచించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో 17 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.

కొమరారం కొనుగోలు కేంద్రంలోని నిల్వలను కూడా కారేపల్లి గోదాములకు తరలిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కారేపల్లిలో 5 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం అందుబాటులో ఉన్నందున అక్కడ నిల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

టేకులపల్లి మండలంలో పర్యటించిన కలెక్టర్ టేకులపల్లి వ్యవసాయ కమిటీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని మొక్కజొన్న నిల్వలు, రవాణా సదుపాయాలు, హమాలీల అందుబాటు, గోదాముల పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కేంద్రంలో సుమారు 1,50,000 మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు సూర్యాపేట జిల్లా కోదాడ మార్కెట్ యార్డుకు మొక్కజొన్న తరలిస్తున్నట్లు వివరించారు.

ప్రత్యామ్నాయ నిల్వల కోసం టేకులపల్లి ఉన్నత పాఠశాలలో తాత్కాలిక నిల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా పెట్రాల చిలక గ్రామంలో సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు చెందిన రెండు గోదాములు ఉండగా, వాటికి 10 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్నట్లు వివరించారు. వెంటనే ఆ గోదాములను వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన అనుమతులు పొందాలని, తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

కొనుగోలు కేంద్రంలో ప్రస్తుతం 148 మంది హమాలీలు అందుబాటులో ఉన్నారని అధికారులు తెలపగా, రవాణా కోసం తగినన్ని లారీలు ఏర్పాటు చేసి నిల్వల తరలింపును వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

అనంతరం బోడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో సుమారు 6 వేల మొక్కజొన్న బ్యాగులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. రవాణా ప్రక్రియపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్, గత మూడు రోజులుగా ట్రాక్టర్లతో కొనుగోలు కేంద్రం వద్ద వేచి ఉన్నామని రైతులు తెలియజేయగా, వెంటనే స్పందించి ట్రాక్టర్లలో ఉన్న మొక్కజొన్నను కొత్తగూడెం మార్కెట్ యార్డుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తగినన్ని గన్ని బ్యాగులు సరఫరా చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంటూ కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, రవాణా, గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి నరేందర్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, కొనుగోలు కేంద్రాల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపల్లెను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం...

- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు...
- రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / సుజాతనగర్ పెన్ సత్తా ప్రతినిధి మే 13,**కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని, గ్రామీణ రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం, సర్వారం గ్రామపంచాయతీ పరిధిలోని కంకరమిల్లు నుంచి గోపతండా వరకు రూ. 1 కోటి వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారానే ఆర్థికాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. తన నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామానికి బిటి, సిసి రోడ్ల సౌకర్యం కల్పించాలన్నదే తన లక్ష్యమని, అందుకోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, శక్తివంచన లేకుండా పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఈ పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తన ప్రయాణం సాగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సహకార సంఘం అధ్యక్షులు హనుమంతరావు, ఎంపీడీవో భారతి, తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, పి ఆర్ డిఈ నాగేందర్, ఎంపీఓ శ్రీనివాస్, ఏఓ నర్మదా, ట్రాన్స్కో ఏఈ కిషన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లెనిన్ నాగేందర్, సర్పంచులు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన, ఆర్డిఓ, జయచంద్ర రెడ్డి

- ఎమ్మార్వో, శివప్రసాద్



**చేగుంట పెన్ సత్తా ప్రతినిధి మే 13,**:తూప్రాన్ ఆర్డీవో చేగుంట మండలంలోని రెడ్డిపల్లి (డిసి ఏంఎస్) ప్యాడీ ప్రొక్యూర్మెంట్ సెంటర్ (పీపీసీ) ను సందర్శించి జరుగుతున్న వరి కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు.

తన పరిశీలనలో, వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి మరియు కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో తరలించడానికి అదనపు లారీల అవసరం ఉందని ఆర్డీవో గుర్తించారు. లోడింగ్ మరియు అన్‌లోడింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేలా లారీల అందుబాటును పెంచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అదనంగా, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఏంవిఐ) మరియు పోలీస్ శాఖలతో సమన్వయం చేసుకుని ప్రైవేట్ వాహనాలను నియంత్రించి, ఆ లారీలను

పిపిసి కేంద్రాలకు మళ్లించాలని అధికారులకు సూచించారు. దీని ద్వారా ప్యాడీ రవాణాకు లారీల లభ్యత మెరుగుపడి రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, ఎమ్మార్వో శివప్రసాద్, ఆర్ఐ భరత్ రెడ్డి, వివోలు పాల్గొన్నారు,

## ఆర్థిక సహాయం అందజేసిన వలిగొండ మండలం మాజీ వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ.




**వలిగొండ మండలం పెన్ సత్తా ప్రతినిధి మే 13,**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న సంఘం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలెం రమేష్ గ తల్లి స్వర్గస్తులైనారు వారికి మాజీ వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహా 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది డైరెక్టర్ ఉండాడి సత్యనారాయణ జక్కల శ్రీశైలం మూల ఆనంద్ కందుల తానేష్ వరికుప్పలా నరసింహ పబ్బత్ మల్లేష్ పబ్బతి నరసింహ బోడిగే లింగస్వామి వార్డ్ మెంబర్స్ గంగపురం వెంకటేష్ జక్కల వెంకటేష్ మరికొందరు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న కూలీలకు ఓ ఆర్ యస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన..



**జోగులాంబ గద్వాల జిల్లా పెన్ సత్తా ప్రతినిధి మే 13,** నేతివానిపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ నరేష్ సార్ ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు ఉపాధి హామీ కూలీలకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ నరేష్ పాటించాలని సూచించడం జరిగింది

## నూతన దంపతులను ఆశీర్వదించిన తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు.



**చింతకాని పెన్ సత్తా ప్రతినిధి మే 13,**చింతకాని మండలంలోని పాతర్లపాడు గ్రామంలోని గరికపాటి ప్రసాద్- సుజాత దంపతులు కుమార్తె శ్రావణి కళ్యాణి- వీరబాబు వివాహం అంగరంవైభవంగా పాతర్లపాడు పాతూరు ఆర్ సి యం చర్చి లోని నాగులవంచ విచారణ రాఫెల్ ఫాదర్ గారు పరిశుద్ధ వివాహం ఘనంగా జరిపించారు. ఈ వివాహానికి గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు "నూతన దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సకల శుభాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

## ఆధ్యాత్మిక శోభితం.. ప్రతిష్ఠాపన మహోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఆలయ అభివృద్ధికి రూ. 50 వేల విరాళం
- రామన్నపేటలో అట్టహాసంగా విగ్రహ ప్రతిష్ఠాపన



**ఖమ్మం : పెన్ సత్తా ప్రతినిధి మే 13,** భక్తి మార్గం ద్వారానే మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందని, ధార్మిక కార్యక్రమాలతో లోక కల్యాణం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ 60వ డివిజన్ పరిధిలోని రామన్నపేటలో బుధవారం అత్యంత వైభవంగా జరిగిన శ్రీ పెద్దమ్మ తల్లి, పోతురాజు, సింహ వాహన, ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ. 50,000 విరాళాన్ని అందజేసి మంత్రి తన ఉదారతను చాటుకున్నారు.

**– మంత్రికి ఘన స్వాగతం...**

ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి పొంగులేటికి అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, గ్రామాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

**– శాస్త్రోక్తంగా ప్రతిష్ఠా పర్వం...**

మూడు రోజుల పాటు సాగిన ఈ ఉత్సవాలు బుధవారం నాటి ప్రధాన ఘట్టంతో ముగిశాయి. ఉదయం 9:24 గంటలకు సుముహూర్తాన వేద మంత్రోచ్ఛారణల మధ్య యంత్రస్థాపన, బింబస్థాపన నిర్వహించారు. పంచముఖి నాగేంద్రుడు, జంటనాగుల ప్రతిష్ఠాపన , నేత్రోన్మీలన, ప్రాణప్రతిష్ఠాపన వంటి కార్యక్రమాలను అర్చక బృందం శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.

**– ముగిసిన ఉత్సవాలు...**

మంత్రి పర్యటనతో రామన్నపేటలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ప్రతిష్ఠా కార్యక్రమాల అనంతరం పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. ఈ వేడుకలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, రామన్నపేట పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెచ్ సి ఏ టుడే లీక్ ఖమ్మం జిల్లా టీం కి ఎంపికైన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా ప్రతినిధి మే 13,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన భద్రాచలం చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన యువ క్రికెటర్లు హెచ్‌సిఏ టుడే లీగ్ జట్టుకు ఎంపిక కావడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమైంది. అకాడమీకి చెందిన రత్నా ఆరియన్, ప్రసన్న కుమార్, హర్ష వర్ధన్ నాయుడు మరియు సుహాస్ తమ ప్రతిభతో హెచ్‌సిఏ టుడే లీగ్ క్రికెట్ టీమ్‌లో చోటు దక్కించుకున్నారు.

ఈ సందర్భంగా చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచులు చరణ్ తేజ, రవితేజ మాట్లాడుతూ, క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ఈ స్థాయికి చేరుకున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ నలుగురు క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల ఎంపిక పై ఖమ్మం జిల్లా క్రీడాభిమానులు, తల్లిదండ్రులు మరియు అకాడమీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



# రైతులకు గుడ్ న్యూస్



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను పెంపునకు ఆమోదం తెలిపింది. ఖరీఫ్ పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు రూ.2.6 లక్షల కోట్లు వెచ్చించాలని నిర్ణయించింది. అగ్రికల్చర్ కాస్ట్ ప్రైసెస్ కమిషన్ సిఫార్సుల మేరకు వివిధ పంటలకు కనీస మద్దతు ధరలను కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. క్వింటా వరికి కనీస మద్దతు ధరను రూ.72 పెంచి రూ.2,441 చెల్లించాలని నిశ్చయించింది. క్వింటా జొన్న కనీస మద్దతు ధరను రూ.4,023కు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

"ఏడాదికి 824.41 లక్షల మిలిటన్ టన్నుల పంట సేకరణ చేస్తున్నాం. పంట ఖర్చుకు అదనంగా 50 శాతం కనీస మద్దతు ధరగా నిర్ణయం చేశాం. 2014–26 మధ్య ఖరీఫ్ పంటలకు రూ.19 లక్షల కోట్ల కనీస మద్దతు ధర చెల్లించాం. 2014–26 మధ్య 8,746 లక్షల మిలిటన్ టన్నుల ఖరీఫ్ పంట సేకరించాం. యూపీఏ హయాం కంటే నాలుగు రెట్లు అధికంగా రైతులకు ఖరీఫ్ చెల్లింపులు చేస్తున్నాం" అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

పంటల వారీగా కనీస మద్దతు ధర

మోదీ సర్కార్ రైతులకు మేలు చూకూరేలా ఈసారి ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను ప్రకటించింది. వాటి వివరాలు ఇప్పుడు చూద్దాం.

క్వింటా వరికి కనీస మద్దతు ధర రూ.2,441
క్వింటా వరి(ఏ–గ్రేడ్)కి కనీస మద్దతు ధర రూ.2,461
క్వింటా జొన్నలు (హైబ్రిడ్) కనీస మద్దతు ధర రూ.4,023
క్వింటా జొన్నలు (మల్దండి) కనీస మద్దతు ధర రూ.4,073
క్వింటా సజ్జల కనీస మద్దతు ధర రూ.2900
క్వింటా రాగుల కనీస మద్దతు ధర రూ.5,205
క్వింటా మొక్కజొన్నల కనీస మద్దతు ధర రూ.2,401
క్వింటా కందుల కనీస మద్దతు ధర రూ.8,415
క్వింటా పెసల కనీస మద్దతు ధర రూ.8,780
క్వింటా మినుముల కనీస మద్దతు ధర రూ.8,200
క్వింటా పత్తి (మధ్యశ్రేణి) కనీస మద్దతు ధర రూ.8,267
క్వింటా పత్తి (దీర్ఘ శ్రేణి) కనీస మద్దతు ధర రూ.8,667
క్వింటా పల్లి కనీస మద్దతు ధర రూ.7,517
క్వింటా ప్రొద్దుతిరుగుడు విత్తనాల కనీస మద్దతు ధర రూ.8,343
క్వింటా సోయాబీన్ (ఎల్లో) కనీస మద్దతు ధర రూ.5,708

కోల్ గ్యాసిఫికేషన్ పథకానికి కేటాయింపులు

స్వచ్ఛమైన ఇంధన (క్లీన్ ఎనర్జీ) ఉత్పత్తిని పెంపొందించడం, విదేశీ మారక ద్రవ్యాన్ని భారీగా హరించే దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడం లక్ష్యంగా బొగ్గు గ్యాసిఫికేషన్? ప్రాజెక్టులను ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకోసం రూ.37,500 కోట్ల మేర ప్రోత్సాహకానికి మంత్రిమండలి బుధవారం ఆమోదం తెలిపింది.

"ఈ కోల్ గ్యాసిఫికేషన్ కోసం రూ.37,500 కోట్లను కేటాయించాం. దీని ద్వారా దాదాపు రూ.3000 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాం. అలాగే 75 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫై చేయడానికి ఈ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం జరుగుతుంది" అని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. మన దేశంలో ప్రస్తుతం 401 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని, ఇవి రానున్న 200 ఏళ్లకు సరిపోతాయని వైష్ణవ్ పేర్కొన్నారు. "ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల గురించి మనందరికీ తెలుసు. కాబట్టి మనం ఆత్మనిర్భర్ (స్వయం సమృద్ధి)గా మారడానికి అన్ని రకాల నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే బొగ్గు గ్యాసిఫికేషన్?పై ఈ రోజు ఒక పెద్ద నిర్ణయం తీసుకోవడం జరిగింది" అని వైష్ణవ్? చెప్పారు.

కోల్ గ్యాసిఫికేషన్ అంటే పొడి బొగ్గును సింథటిక్ గ్యాస్? (సింగ్యాస్?)గా మార్చే ప్రక్రియ. దీనిని ప్రత్యామ్నాయ ఇంధనంగా ఉపయోగిస్తారు. ఇది కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ ప్రక్రియ ద్వారా మిథనాల్, ఎరువులు, హైడ్రోజన్?, రసాయనాల ఉత్పత్తి చేయడానికి వీలవుతుంది. దీని వల్ల మనం దిగుమతి చేసుకునే చమురు (83 శాతం), మిథనాల్? (90 శాతానికి పైగా), అమ్మోనియా (13–15 శాతం)పై ఆధారపడడం తగ్గుతుంది. అంతేకాదు ఇది ఎల్?ఎన్?జీ, యూరియా, అమ్మోనియం నైట్రేట్?, అమ్మోనియా, కోకింగ్ కోల్ లాంటి వాటి దిగుమతులపై ఆధారపడడం తగ్గిస్తుంది. అదే సమయంలో దేశీయ వనరుల వినియోగాన్ని పెంచి స్వయంసమృద్ధిని ప్రోత్సహిస్తుంది. అందుకే 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ సామర్థ్యాన్ని సాధించాలని దేశం లక్ష్యంగా పెట్టుకుంది.

# హిందూయిజం ఒక జీవన విధానం

హిందూయిజం అనేది జీవన విధానమని, ఈ విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి గుడికి వెళ్లడం లేదా పూజలు చేయడం తప్పనిసరేం కాదని తొమ్మిది మంది న్యాయమూర్తుల సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. హిందూయిజంపై విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి ఇంట్లో ఒక దీపాన్ని వెలిగించుకున్నా సరిపోతుందని తేల్చి చెప్పింది. కేరళలోని శబరిమల ఆలయం సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళలపై వివక్షకు సంబంధించిన పిటిషన్లతో పాటు దావూదీ బోహ్రాలతో సహా పలు మతాలు పాటించే మత స్వేచ్ఛ పరిధిపై విచారణ జరిపే క్రమంలో బుధవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ ధర్మాసనంలో న్యాయమూర్తులు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్, జస్టిస్ ప్రసన్న బి వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి కూడా ఉన్నారు. శబరిమల ఆలయ ప్రవేశ తీర్పును 2018 సెప్టెంబర్ 28న సుప్రీంకోర్టు ఇచ్చింది. అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. 10 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలను శబరిమల ఆలయంలోకి అనుమతించకపోవడం రాజ్యాంగ విరుద్ధమని



4:1 మెజారిటీతో ఆనాడు సుప్రీంకోర్టు బెంచ్ తీర్పు ఇచ్చింది. 2018 నాటి ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పునస్సమీక్ష పిటిషన్లపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. దీనిపై తమ వాదనలను కూడా వినాలంటూ పలువురు మధ్యంతర పిటిషన్లు దాఖలు చేశారు. ఈ విచారణలో భాగంగా 15వ రోజున (బుధవారం) మధ్యంతర పిటిషన్ దాఖలు చేసిన ఒక పక్షం తరపున అడ్వకేట్ డాక్టర్ జి. మోహన్ గోపాల్ వాదనలు వినిపించారు.

**ఇప్పుడందరూ వేదాలను అంగీకరిస్తున్నారా?**

"హిందూ మతంలోని పలు వర్గాల నుంచే సామాజిక న్యాయం కోసం డిమాండ్ వస్తోంది. హిందూయిజాన్ని ఒక మత వర్గంగా నిర్వచించారు. మతం, తత్వశాస్త్రానికి సంబంధించిన అన్ని విషయాల్లో వేదాలను అత్యున్నత ప్రమాణంగా అంగీకరించేవాడే హిందువు అని 1966లో తీర్పు ఇచ్చారు. హిందువులందరి అభిప్రాయాలను తీసుకోకుండానే గతంలో కోర్టులు ఈవిధంగా ఒక నిర్ణయానికి వచ్చాయి. హిందువుల్లో ఎవ్వరూ ఎప్పుడూ అలా చెప్పలేదు. నాకు వేదాల పట్ల అత్యంత గౌరవం, గొప్ప ఆరాధనా భావం ఉన్నాయి. కానీ, నేడు హిందువులుగా వర్గీకరించిన ప్రతి ఒక్కరూ అన్ని ఆధ్యాత్మిక, తాత్విక విషయాల్లో వేదాలను అత్యున్నత ప్రమాణంగా అంగీకరిస్తున్నారు అన్నది వాస్తవమేనా?" అని మధ్యంతర పిటిషన్ దాఖలుచేసిన ఒక పక్షం తరపున అడ్వకేట్ డాక్టర్ జి. మోహన్ గోపాల్ సుప్రీంకోర్టులో వాదన వినిపించారు.

**అందుకే హిందూ మతాన్ని జీవన విధానం అంటారు**

ఈ వాదనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగరత్న స్పందిస్తూ, "అందుకే హిందూ మతాన్ని ఒక జీవన విధానం అంటారు. ఒక హిందువు హిందువుగా ఉండటానికి తప్పనిసరిగా గుడికి వెళ్లడం గానీ, ఏదైనా ఆచారం పాటించడం గానీ అవసరం లేదు" అని ఆమె పేర్కొన్నారు. "ఆచారబద్ధంగా ఉండాల్సిన అవసరం లేదు. ప్రజలు తమ విశ్వాసాన్ని కలిగి ఉండటానికి ఎవరూ అడ్డు రాలేరు" అని జస్టిస్ నాగరత్న తెలిపారు. "ఒక వ్యక్తి హిందూ మత విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి, గుడిసెలో దీపాన్ని వెలిగించుకున్నా సరిపోతుంది" అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఈసందర్భంగా కీలక వ్యాఖ్య చేశారు.

# రోడ్లపైకి వచ్చి జెన్-జీ నిరసనలు చేపట్టాలి

నీట్–యూజీ 2026 పరీక్షలో పేపర్ లీకేజీలు, అక్రమాల ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పరీక్ష రద్దు అయిన సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెన్–జీ (యువత) రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియజేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్? అరవింద్ కేజ్రీవాల్ బుధవారం పిలుపునిచ్చారు. 2014 నుంచి ఇప్పటి వరకు దేశంలో 93 కంటే ఎక్కువ పరీక్ష పేపర్ లీజేకీ ఘటనలు జరిగాయన్నారు. దీని వల్ల 6కోట్లకు పైగా యువత ప్రభావితమయ్యారని ఆరోపించారు. తాజా నీట్?–యూజీ పేపర్ లీకేజీల్లో సీనియర్ నాయకుల ప్రమేయం ఉందనే అర్థం వచ్చేలా కేజ్రీవాల్ మాట్లాడారు. కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ ఏవైనా దిద్దుబాటు చర్యలు తీసుకోగలదా? అని జెన్?–జీని ప్రశ్నించారు.

"2014లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 93 పేపర్ లీకేజీ ఘటనలు జరిగాయి. వాటిలో మెజారిటీ పేపర్ లీకేజీలు రాజస్థాన్, యూపీ, ఉత్తరాఖండ్?, గుజరాత్? లాంటి బీజేపీ ప్రభుత్వాలున్న రాష్ట్రాల్లోనే జరిగాయి. దీనివల్ల 6 కోట్ల మంది యువత నష్టపోయారు. అయితే ఈ రాష్ట్రాల్లో, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు ఉండడం కేవలం యాదృచ్ఛికం కాదు. ఇటీవలి నీట్ పేపర్ లీకేజీకి రాజస్థాన్ కేంద్ర బిందువుగా మారిందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఇది ఒక అనుమానాన్ని కలిగిస్తోంది. ఈ కేసులో వారి నాయకుల ప్రమేయం ఉందా? అదే నిజమైతే, సీబీఐ మాత్రం ఏం చేయగలదు? నేను జెన్?–జీని ఓ విషయం అడగాలని అనుకుంటున్నాను. ఇది ఇలాగే కొనసాగాలా? నేపాల్?, బంగ్లాదేశ్?లో జెన్?–జీ యువత రోడ్లపైకి వచ్చి వారి ప్రభుత్వాలనే మార్చగలిగినప్పుడు, మన యువత ఈ పేపర్ లీకేజీ ఘటనలో ప్రమేయం ఉన్న మంత్రులను జైలుకు పంపలేరా? మీపై నాకు పూర్తి నమ్మకం ఉంది. పేపర్ లీకేజీ విషయంలో ప్రమేయం ఉన్నవారిని నిలదీయండి. వారిని జైలుకు పంపండి. రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపండి. ఈ నీచమైన ఆటను ముగించండి."

**నీట్-యూజీ పరీక్షా విధానంలో సంస్కరణలు!**

నీట్–యూజీ నిర్వహణలో గల వ్యవస్థాగత వైఫల్యాలను చూపుతూ, పరీక్షా విధానంలో సంస్కరణలు కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అంతేకాదు, ఎన్?టీఏ స్థానంలో మరింత పటిష్టమైన, స్వయంప్రతిపత్తి గల సంస్థను ఏర్పాటు చేయాలని కోరింది. నీట్–యూజీ రీటెస్ట్‌ను పర్యవేక్షించడానికి రిటైర్డ్? సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన, సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్? నిపుణులతో కూడిన ఒక ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని ఫైమా విజ్ఞప్తి చేసింది.

**ఇంతకీ ఏం జరిగింది?**

మే 3న జరిగిన నీట్?–యూజీ పరీక్షను ఎన్?టీఏ రద్దు చేసింది. ఎందుకంటే అంతకు ముందే ఆ పేపర్ వాట్సాప్? ద్వారా లీక్ అయినట్లు వార్తలు వచ్చాయి. ప్రాథమిక దర్యాప్తులో అది వాస్తవమేనని తెలిసిందని, అందుకే పరీక్షను




రద్దు చేసినట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది. మరోవైపు ఈ కేసు దర్యాప్తును కేంద్రం సీబీఐకు అప్పగించింది. మరోవైపు మే 2026 పరీక్ష కోసం అభ్యర్థులు నమోదు చేసుకున్న రిజిస్ట్రేషన్ డేటా, వివరాలు, ఎంచుకున్న పరీక్ష కేంద్రాలు మార్చుకోవాల్సిన అవసరం లేదని, రీటెస్ట్?కు అవి సరిపోతాయని ఎన్?టీఏ స్పష్టం చేసింది. అంతేకాదు పరీక్ష ఫీజు రీఫండ్ చేస్తామని, త్వరలో నిర్వహించనున్న నీట్?–యూజీ పరీక్షను పూర్తి ఉచితంగా నిర్వహిస్తామని, అదనపు రుసుములు వసూలు చేయమని పేర్కొంది. అయితే ఈ పరీక్ష తేదీల వివరాలు విడిగా మరోసారి చెబుతామని వెల్లడించింది. రీక్ష రద్దు వల్ల అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు కలిగే ఇబ్బందిని గుర్తించామన్న ఎన్టీఏ, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని సూచించింది. మన దేశం వైద్యవిద్య కోసం అంటే, ఎంబీబీఎస్, బీడీఎస్ సహా ఇతర అండర్? గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నీట్–యూజీ పరీక్ష నిర్వహిస్తారు. కాగా ఈ పరీక్షను మే 3న పెన్ అండ్ పేపర్ మోడ్‌లో నిర్వహించారు. భారతదేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో మొత్తం 5400 కంటే ఎక్కువ కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు సుమారు 22.79 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. పేపర్ లీక్ అయిన నేపథ్యంలో వీరు మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో అరెస్టుల పరంపర

నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో అరెస్టుల పరంపర కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించిన సీబీఐ, ఐదుగురు నిందితులను అరెస్టు చేసింది. అంతకుముందు, మహారాష్ట్రలో ఓ మహిళను అరెస్ట్ చేసిన పోలీసులు ఆమెను సీబీఐకి అప్పగించారు. మరోవైపు చీూా తీరును నిరసిస్తూ దిల్లీలో ఏబీవీపీ కార్యకర్తలు భారీ ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. నాశిక్‌కు చెందిన శుభం ప్రశ్నాపత్రం కోసం 10 లక్షలు వెచ్చించాడని, దాన్ని 15 లక్షలకు అమ్ముకున్నట్లు తెలుస్తోంది.

**మహిళ అరెస్ట్– సీబీఐ అధికారులకు అప్పగింత**

నీట్ ప్రశ్నాపత్రం లీక్ కేసులో మహారాష్ట్రలోని బిబ్వేవాడి ప్రాంతానికి చెందిన మహిళను పోలీసులు అరెస్టు చేశారు. ఆమెను చాలాసేపు ప్రశ్నించిన తర్వాత సీబీఐ అధికారులకు అప్పగించారు. అయితే పేపర్ లీక్ వ్యవహారంలో ఆమె పాత్ర ఏంటన్న వివరాలను పోలీసులు వెల్లడించలేదు. తమకు వచ్చిన సమాచారం మేరకు ఆ మహిళను అరెస్టు చేశామన్న పోలీసులు, ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తున్నందున వారికే అప్పగించినట్లు తెలిపారు.

**ఏబీవీపీ, కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన**

మరోవైపు పేపర్ లీక్ ఘటనను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. దిల్లీలోని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కార్యాలయం వెలుపల ఏబీవీపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. చీూాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకతన ఉండేలా చర్యలు తీసుకోవాలని నినదించారు. ఈ క్రమంలో ూాదీవూ సభ్యులు ఎన్టీయే కార్యాలయం లోపలికి వెళ్లేందుకు యత్నించడం ఉద్రిక్తతలకు తావిచ్చింది. బారికేడ్ల పైకి ఎక్కినవారిని పోలీసులు వెనక్కి లాగి పడేశారు. శాస్త్రి భవన్ వెలుపల కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు నిర్వహించారు. 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని చీూఖ× కార్యకర్తలు మండిపడ్డారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని, చీూాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**రూ. 10 లక్షలు పెట్టి ప్రశ్నాపత్రం కాపీని కొనుగోలు**

నీట్ పేపర్ లీక్ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. పుణెకు చెందిన ఓ వ్యక్తి నుంచి నాశిక్‌కు చెందిన శుభం ఖైర్నార్ 10 లక్షలు పెట్టి ప్రశ్నాపత్రం కాపీని కొన్నట్లు తెలిపారు. ఆ కాపీని 15 లక్షలకు హరియాణా వాసికి శుభం అమ్ముకున్నాడు. అనంతరం పేపర్ సెట్‌లు హరియాణా, రాజస్థాన్‌లోని పెద్ద కోచింగ్ సెంటర్లతో పాటు జమ్మూకశ్మీర్, బిహార్, కేరళకు కూడా వెళ్లినట్లు తెలుసుకున్నారు. వీటిని ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్‌ల ద్వారా అమ్మినట్లు గుర్తించారు.

**పరీక్షకు 45 గంటల ముందే పేపర్ లీక్**

కాగా పరీక్షకు 45 గంటల ముందే పేపర్ లీక్ అయింది. ఈ లీక్ అయిన పేపర్‌లోని 108 కెమిస్ట్రీ ప్రశ్నలలో 45, 204 బయాలజీ ప్రశ్నలలో 90 అసలైన పరీక్షా పత్రంతో సరిపోలాయి. సికార్‌లోని కొందరు ఉపాధ్యాయుల చొరవతో వ్యవహారం బయటపడింది. సికార్ పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో వారు చీూాకు మెయిల్ పంపారు. ఎన్టీయే ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ బ్యూరో రంగంలోకి దిగింది. ఈ విషయంపై దర్యాప్తు చేయాలని రాజస్థాన్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్– ూా+ను ఐబీ ఆదేశించింది. పేపర్ లీక్ నిజమే అని ఎస్‌వోజీ తెలపడంతో ఎన్టీయే పరీక్ష రద్దు నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో ఇప్పటివరకు ప్రధాన నిందితులు మనీష్, రాకేష్ మంద్వారియాతో సహా రాజస్థాన్‌లో 15 మంది అరెస్టు ూా+ అరెస్టు చేసింది.

## బలపరీక్షలో నెగ్గిన విజయ్

తమిళనాడులో నూతనంగా కొలువుదీరిన విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం విశ్వాస పరీక్షలో గట్టెక్కింది. విజయ్‌కు అనుకూలంగా 144 ఓట్లు, వ్యతిరేకంగా 22 ఓట్లు వచ్చాయి. పీఎంకే, బీజేపీకి చెందిన మొత్తం ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా నిలిచారు. విజయ్ ప్రభుత్వం బల పరీక్షలో నెగ్గినట్టు స్పీకర్ జీజణ ప్రభాకర్ ప్రకటించారు. మే 13వ తేదీలోగా మెజారిటీ నిరూపించుకోవాలని గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఆదేశించిన నేపథ్యంలో బుధవారం 'ఫ్లోర్ టెస్ట్' నిర్వహించారు. విశ్వాస పరీక్షపై తీర్మానాన్ని సీఎం విజయ్ ప్రవేశపెట్టారు. తమిళనాడు అసెంబ్లీ చర్చ సందర్భంగా తొలుత మాట్లాడిన కాంగ్రెస్ సభ్యులు తాము విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. విజయ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తీసుకున్న తొలి మూడు నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేశారు. ఆ తర్వాత వాపక్షాలు విజయ్‌కు మద్దతు ప్రకటించాయి. సీఎం విజయ్ ప్రమాణస్వీకారానికి ముందు గవర్నర్ ఆర్లేకర్ పలుమార్లు తిరస్కరించిన తీరుపై సీపీఎం అభ్యంతరం వ్యక్తం చేసింది. తమిళనాడులో గవర్నర్ రూల్‌ను అడ్డుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం తమిళనాడు హక్కులను కాలరాస్తోందని సీపీఐ ఆరోపించింది. విజయ్ ఐదేళ్లపాటు కొనసాగాలని వీసీకే అశాభావం వ్యక్తం చేసింది. అయితే ఓఎస్?డీగా వ్యక్తిగత జ్యోతిష్యుడిని విజయ్ నియమించడంపై అభ్యతరం వ్యక్తం చేసింది. విజ్ఞానశాస్త్రానికి సీఎం అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. ఏఎంఎంకే బహిష్కృత ఎమ్మెల్యే కామరాజు సైతం విజయ్‌కు మద్దతు ఇచ్చారు. ఒక్క ఎమ్మెల్యే ఉన్న డీఎండీకే సైతం విజయ్‌కు మద్దతు తెలిపింది.

**డీఎంకే వాకౌట్**

డీఎంకేతో పాటు అన్నాడీఎంకే పళనిస్వామి వర్గం వ్యతిరేకించాయి. బలపరీక్షకు ముందుగానే విజయ్, తమిళనాడు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని డీఎంకే నేత ఉధయనిధి స్టాలిన్ ఆరోపించారు. 65 శాతం తమిళనాడు ఓటర్లు విజయ్‌కి వ్యతిరేకంగా ఓటు వేశారని పేర్కొన్నారు. తమ కూటమి పక్షాలతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారని విజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమిళనాడులో రీల్ ప్రభుత్వం కాకుండా రియల్ ప్రభుత్వం ఉండాలని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఓటింగ్‌కు దూరంగా ఉంటామని చెబుతూ 59 ఎమ్మెల్యేలు ఉన్న డీఎంకే వాకౌట్ చేసింది.

## పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా రంగసామి ప్రమాణం

కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ఎన్‌డీఏ ప్రభుత్వం కొలువుతీరింది. ఎన్?డీఏ కూటమిలోని ఆల్‌ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్‌సీ) అధినేత ఎన్ రంగసామి ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. లోక్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ కే కైలాస్‌నాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయనతో పాటు ఇద్దరు మంత్రులు కూడా ప్రమాణం స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఎంపీ మన్సుఖ్ మాండవీయా అధిష్ఠాన ఇన్‌ఛార్జి నిర్మల్‌కుమార్ సురానా తదితరులు పాల్గొన్నారు. ఎన్నార్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు, బీజేపీ ఎమ్మెల్యే నమశ్శివాయం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే యానాం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్లాడి కృష్ణారావు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. మొత్తం 30 అసెంబ్లీ స్థానాల్లో ఏఐఎన్ఆర్ కాంగ్రెస్ కూటమి 18 స్థానాల్లో విజయం సాధించింది. ఏఐఎన్ఆర్ కాంగ్రెస్ 12, బీజేపీ 4, అన్నాడీఎంకే, ఎల్‌జేకే చెరో ఒక స్థానంలో గెలుపొందాయి. ఇక డీఎంకే, కాంగ్రెస్ కూటమి 6 సీట్లు, టీవీకే, స్వతంత్రులు చెరో మూడు స్థానాల్లో విజయం సాధించాయి.

**సింపుల్ లైఫ్‌స్టైల్‌తో రంగసామి**

పుదుచ్చేరిలోని తిలాస్‌పేట్టైలో 1950 ఆగస్టు 4న జన్మించిన రంగసామి, వాణిజ్యం, న్యాయశాస్త్రంలో డిగ్రీ చేశారు. కామరాజర్ అనుచరుడు. నటుడు శివాజీ గణేశన్‌కి వీరాభిమాని. ఇక రంగసామి హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉంటూ సాధారణంగా జీవిస్తుంటారు. అవివాహితుడైన రంగసామి ఆయనది సింపుల్ లైఫ్‌స్టైల్. తురచూ బైక్?పై ప్రయణిస్తుంటారు. కాస్త ఖాళీ దొరికితే టెన్నిస్ ఆడుతూ కనిపిస్తారు. అందరి మధ్యా ఉంటూ క్రికెట్ చూడటం ఆయనకు బాగా ఇష్టం.

**1990లో రాజకీయాల్లోకి ఎంట్రీ**

పుదుచ్చేరి మాజీ మంత్రి పెట్టా పెరుమాళ్‌కు సహాయకుడిగా రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. అలా 1990 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున తట్టంచావడి నంచి పోటీ చేయడంతో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. కానీ ఆ ఎన్నికల్లో 989 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత 1991, 1996, 2001, 2006 ఎన్నికల్లో అదే స్థానం నుంచి గెలుపొందారు. 1991లో మంత్రిగా, 2001, 2006లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్‌లో అంతర్గత సమస్యల కారణంగా 2008లో పదవికి రాజీనామా చేశారు. ఇక రంగసామి 2011 ఫిబ్రవరిలో ఆలిండియా ఎన్నార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి, అదే ఏడాది శాసనసభ ఎన్నికల్లో మూడోసారి ముఖ్యమంత్రి అయ్యారు. పార్టీ ప్రారంభించిన 48 రోజులకే ఆయన అధికారంలోకి వచ్చారు.


## సంపాదకీయం

# కాలం నేర్పే చమురు పాఠం

ప్రపంచం మరోసారి ఇంధన సంక్షోభపు నీడలో నిలబడింది. పశ్చిమాసియాలో రగులుతున్న ఘర్షణలు, హర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా ఏర్పడిన చమురు సంక్షోభం ప్రపంచ దేశాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ముడి చమురు సరఫరా గొలుసు తెగిపోయిన వేళ.. ఆర్థిక వ్యవస్థలు కకావికలమవుతున్న తరుణంలో.. భారత ప్రధాని నరేంద్ర మోదీ పౌరులకు కీలకమైన విజ్ఞప్తి చేశారు. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించుకోవాలని, ఎలక్ట్రిక్ వాహనాలవైపు మొగ్గు చూపాలని, అనవసర ప్రయాణాలు నివారించాలని, వర్క్‌ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ సమావేశాలకు ప్రాధాన్యమివ్వాలని. ఈ పిలుపు దేశవ్యాప్తంగా చర్చను రేకెత్తించింది. కొందరు మళ్లీ లాక్డౌన్ రోజులని ఆందోళన పడ్డారు. మరికొందరు అతిశయోక్తిగా కొట్టిపారేశారు. కానీ వాస్తవం సుస్పష్టం. ఇది కేవలం భారత్ సమస్య కాదు.. యావత్ ప్రపంచం ఒకేసారి ఎదుర్కొంటున్న సంక్షోభం. ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ లెక్కల ప్రకారమే 40కిపైగా దేశాలు, యూరోపియన్ కమిషన్ ఇప్పటికే ఇంధన పొదుపు చర్యలు మొదలెట్టాయంటే.. పరిస్థితి తీవ్రతను అంచనా వేయొచ్చు. హర్మూజ్ జలసంధి గుండా ప్రపంచంలో దాదాపు 20 శాతం చమురు రవాణా జరుగుతుందనే వాస్తవం దృష్ట్యా -ఆ మార్గం మూసుకుపోవడమంటే మహా సముద్రంలో కీలక అడుగు తెగిపోవడమే. చమురు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దిగుమతి వ్యయం పెరిగిపోతోంది. విదేశీ మారకద్రవ్యం నిల్వలపై ఒత్తిడి పెరుగుతోంది. ఒక్క జలసంధి మూసివేత -ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సమతుల్యతను ఎలా దెబ్బతీస్తుందో తాజా సంక్షోభం కళ్లకు కడుతోంది. ఈ నేపథ్యంలో మోదీ పిలుపు అనవసరమైన హెచ్చరిక కాదు.. అత్యవసరమైన హెచ్చరిక. సంక్షోభవేళ నాయకుడి మాట వినడం -సామూహిక బాధ్యత.

ఇంధన పొదుపు విషయంలో ప్రపంచ దేశాలు ఇప్పుడు వేర్వేరు స్థాయిల్లో చర్యలు తీసుకుంటున్నాయి. ఆ చర్యల స్వభావాన్ని, వాటి తీవ్రతను పరిశీలిస్తే -సంక్షోభం ఎంత లోతుకు వెళ్లిందో అవగతమవుతుంది. పాకిస్థాన్, ఇండోనేసియా, శ్రీలంకలాంటి 13 దేశాల్లో వర్క్‌ఫ్రమ్ హోమ్ అమలవుతుంటే, 18 దేశాలు వివిధ రూపాల్లో వాహన వినియోగంపై ఆంక్షలు పెట్టాయి. ఏసీ ఉష్ణోగ్రతలపై నిబంధనలు విధించడంలోనూ దేశాలు ముందుకొచ్చాయి. విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఇంధన డిమాండ్‌ను నియంత్రించాలన్న ఆలోచన ఇందులో కనిపిస్తోంది. రవాణా రంగంలోనూ పలు కఠిన నిర్ణయాలు వచ్చాయి. కొన్నిదేశాలలో సరి-బేసి వాహన విధానం అమలవుతుంటే.. కొన్ని దేశాలు ప్రజారవాణాను ఉచితంగా అందిస్తూ వ్యక్తిగత వాహన వినియోగాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాయి. వాహన వేగంపైనా పరిమితులు పెడుతున్నాయి. వాణిజ్య కేంద్రాలు సాయంత్రం 8 గంటలకే మూసివేయాలని ఆదేశించడం -ఆర్థిక కార్యకలాపాలపై సంక్షోభ తీవ్రత ఎంత ముద్ర వేస్తోందో చెప్పకనే చెప్తోంది. విద్యాసంస్థల విషయంలోనూ పూర్తి ఆన్‌లైన్ విధానం అమలవుతోంది. ఇంధన పొదుపు ఇప్పుడు కేవలం ఐచ్ఛిక నిర్ణయం కాదు, జాతీయ బాధ్యత. కొన్ని దేశాలు సూచనల రూపంలో చెప్తుండగా, మరికొన్ని చట్టపరమైన బలంతో అమలు చేస్తున్నాయి. ఈ రెండు విధానాల మధ్య తేడా ఏమిటంటే -పౌర చైతన్యం ఉన్నచోట సూచన చాలు. లేనిచోట నిర్బంధం తప్పదు. భారతీయ పౌరులు ఏ కోవకు చెందినవారో నిర్ణయించుకోవలసిన సమయమిది. ఈ సంక్షోభాన్ని కేవలం ప్రభుత్వ విధానాల కోణంలో చూస్తే సరిపోదు. ఇది పౌర సమాజం చైతన్యవంతంగా స్పందించాల్సిన సమయం. కోవిడ్ సమయంలో ప్రపంచం వర్క్‌ఫ్రమ్ హోమ్ విధానాన్ని రాత్రిపగలు తేడా లేకుండా అవలంబించింది. ఉద్యోగులు, యాజమాన్యాలు, ప్రభుత్వాలు -అందరూ ఒకే లక్ష్యంవైపు కదిలారు. ఆ అనుభవం ఇప్పుడు మనకు కలిసొచ్చే అస్త్రం. డిజిటల్ సమావేశాలు, ఆన్‌లైన్ సేవలు, రిమోట్ వర్క్ -ఇవి ఇప్పుడు సాంకేతిక విలాసాలు కావు, సంక్షోభ నిర్వహణకు అవసరమైన సాధనాలు. భారత్‌వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇంధన దిగుమతి భారం ఆర్థిక వ్యవస్థపై అత్యంత ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రూపాయి విలువపై, ద్రవ్యోల్బణంపై, మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్‌పై -ఈ ఒడిదుడుకులు నేరుగా దెబ్బతీస్తాయి. చమురు ధర పెరిగినప్పుడు రవాణా వ్యయం పెరుగుతుంది. అది నిత్యావసరాల ధరల పెరుగుదలకు దారితీస్తుంది. అది సామాన్య కుటుంబాల వంటగదిపై భారమవుతుంది. ఈ వరుస ప్రభావాన్ని నివారించడానికి ఉన్న సులభమైన మార్గం -వినియోగాన్ని తగ్గించడమే. పొదుపు త్యాగం కాదు.. స్వయంరక్షణ.

శాశ్వత సంపదలపై ఆధారపడటం ప్రమాదకరమన్న పాఠాన్ని -ఇంధన సంక్షోభం గుర్తు చేస్తోంది. పునరుత్పాదక ఇంధన వనరులవైపు ప్రపంచం మళ్లిన తీరు మరీ నిదానమనీ రుజువు చేస్తోంది. సౌరశక్తి, పవన శక్తి, హైడ్రోజన్ ఇంధనం వంటివి వేగంగా అభివృద్ధి చేసుకోవలసిన అగత్యాన్ని సంక్షోభం చెప్పకనే చెబుతుంది. భారత్ ఇప్పటికే సౌరశక్తి రంగంలో గణనీయమైన పురోగతి సాధించింది. అంతర్జాతీయ సౌరశక్తి కూటమికి నాయకత్వం వహిస్తున్న భారత్, దేశీయంగా పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని విస్తారంగా పెంచుకోవాలన్న సంకల్పంతో ముందుకు సాగుతోంది. కానీ సంక్షోభవేళ పొదుపు చర్యలు, దీర్ఘకాలిక ఇంధన స్వావలంబన వ్యూహం -రెండూ సమాంతరంగా పని చేయాలి. అలా కట్టుబడినప్పుడే దేశం నిజమైన ఇంధన సార్వభౌమత్వం సాధించగలుగుతుంది. ఒక్కొక్క చుక్క చమురు అందరూ కలిసి ఆదా చేసినప్పుడే అది మహా సముద్రమవుతుంది. ఈ చిన్న చిన్న మార్పులు కేవలం ఇంధన వినియోగాన్ని తగ్గించడానికే కాదు -నూతన జీవనశైలికి బాటలు వేస్తాయి. పర్యావరణంపై భారాన్ని తగ్గిస్తాయి, భవిష్యత్ తరాలకు మెరుగైన వనరులు వదిలిపెట్టే అవకాశం కల్పిస్తాయి. మోదీ పిలుపుని కేవలం రాజకీయ కోణంలో చూసే వారికి ఒక మాట -ఈ సంక్షోభం రాజకీయాలకు అతీతమైనది. ఇది వ్యవస్థల సమస్య. వ్యూహాల సమస్య. మన జీవనశైలి సమస్య. పొదుపు పాటించడం బలహీనత కాదు -సంక్షోభ వేళ బుద్ధిమంతుడు అనుసరించే బాట. అభివృద్ధి చెందిన దేశాలైన యూరోపియన్ దేశాలు సైతం ఇంధన పొదుపు చర్యలు చేపడుతున్నాయంటే -ఇది ఆర్థిక స్తోమతలేని దేశాల సమస్య మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తమైన సవాల్! చమురు సంక్షోభం మనకు సుస్థిర ఇంధన భవిష్యత్తు వైపు పరుగెత్తే అవకాశాన్నిచ్చింది. ఇంధన పొదుపు కేవలం నేటి అవసరం మాత్రమే కాదు -రేపటి సంపన్న భారత్‌కు పునాది!



# ఒత్తిడిని తేలిగ్గా తీసుకోవద్దు!

ఒత్తిడి.. కనిపించని శత్రువు. నిద్ర పాడుచేస్తుంది. శక్తి హరిస్తుంది. మూడ్ డిస్టర్బ్ చేస్తుంది. అంతటితో ఆగదు, సంతానోత్పత్తి సామర్థ్యాన్నీ చిదిమేస్తుంది. పురుషుల్లో వీర్యకణాల సంఖ్యను తగ్గించడం, వాటి చురుకుదనాన్ని ఆపేయడం.. ఇవన్నీ అధిక ఒత్తిడి చేసే అదనపు "సేవలు"! అందుకే పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.. ఒత్తిడిని తేలిగ్గా తీసుకోవద్దని. అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడా వర్శిటీ డాక్టర్ జామిన్ బ్రహ్మభట్ మాటల్లో చెప్పాలంటే -నిరంతర ఒత్తిడి వీర్యకణాల ఆరోగ్యాన్ని నేరుగా దెబ్బతీస్తుంది.

ఒత్తిడికి గురైన వెంటనే శరీరం అప్రమత్తమై కార్టిసాల్, అడ్రినలిన్ హార్మోన్లను మోహరిస్తుంది. క్షణికంగా ఇది మంచిదే. -అది శరీరం చేసే తక్షణ రక్షణ ఏర్పాటు. కానీ వారాలు, నెలల తరబడి ఒత్తిడి కొనసాగితే? నిద్ర చెదిరిపోతుంది. శక్తి అడుగంటిపోతుంది. బరువు పెరుగుతాం. లైంగిక వాంఛ తగ్గిపోతుంది. మరికొందరు దుర్వ్యసనాల మూలంగా మరింత ఊబిలో కూరుకుపోతారు. అన్నింటికీ మించి.. దీర్ఘకాలిక అలసట, నిద్రలేమి శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను పెంచి, శుక్రకణాలను దెబ్బతీస్తాయి. శుక్రకణాలు పరిపక్వం చెందడానికి రెండు మూడు నెలలు పడుతుందని గుర్తుంచుకోండి. అంటే ఇప్పటి ఒత్తిడి రేపటి పరిణామాలను నిర్ణయిస్తోంది. దాదాపు 1,200 మంది పురుషులపై జరిపిన అధ్యయనంలో అధిక ఒత్తిడి ఉన్నవారిలో వీర్యకణాల సాంద్రత, సంఖ్య గణనీయంగా తక్కువగా ఉన్నట్టు తేలింది. ఇది కేవలం గణాంకం కాదు, హెచ్చరిక! మనం ఆఫీసు డెడ్‌లైన్లు, ఆర్థిక ఒత్తిళ్లు, సంసారపు సంఘర్షణలు అన్నీ మోస్తూ శరీరంతో సర్దుకుపొమ్మని అడుగుతాం. కానీ శరీరానికీ ఒక హద్దు ఉంటుంది, అది దాటితే లోపల్లోపలే నిరసన మొదలవుతుంది.

ఏం చేయాలంటే...

మొదట ఒత్తిడికి మూలమేమిటో మిమ్మల్ని మీరే నిజాయితీగా అడగండి. నిద్ర సరిగ్గా పడుతోందా? శరీరం కదుపుతున్నారా? మద్యం, మాదకద్రవ్యాలకు అతిగా ఆశ్రయిస్తున్నారా? డిజిటల్ స్క్రీన్లు మీ సమయాన్ని, మనశ్శాంతిని మింగేస్తున్నాయా? ఇవి గుర్తిస్తే సగం సమస్య తీరినట్టే. నిద్ర విషయంలో రాజీ వద్దు. 7 నుంచి 9 గంటల నిద్ర టెస్టోస్టిరోన్ ఉత్పత్తికి తప్పనిసరి. అది వీర్యకణాల వృద్ధికి ఆధారం. జిమ్‌లో కసరత్తు చేయలేకపోయినా పర్వాలేదు. శరీరం నిరంతరం చురుకుగా ఉండటమే ముఖ్యం. అది కార్టిసాల్‌ను అదుపులో ఉంచుతుంది. బరువు తగ్గించుకోవడమూ అవసరమే. అధిక బరువు టెస్టోస్టిరోన్‌ను అణచివేసే ఈస్ట్రోజెన్‌కు ఇంధనమిస్తుంది. నికోటిన్, గంజాయి, అధిక ఆల్కహాల్ -ఇవి వీర్యకణాలకు ముప్పు తెచ్చే మూడు ముఖ్య శత్రువులు. వీటికి వీలైనంత దూరంగా ఉండండి. యోగా, ధ్యానం, లేదా కేవలం పది నిమిషాల నిశ్శబ్దపు నడక కూడా మనసుపై మోపిన భారాన్ని కొంతైనా తగ్గించగలవు. చిన్న అలవాటు, పెద్ద మార్పు. మీ మనసుకు మీరు మొదటి వైద్యులు అని గుర్తుపెట్టుకోండి. ఒత్తిడి పెరగకుండా చూసుకోవడం చికిత్స కంటే మెరుగైన నివారణ.

ఒత్తిడిని జయిస్తే.. సంతాన ప్రాప్తిరస్తు.

# ఫతా-3 వర్సెస్ బ్రహ్మోస్.. నమ్మాలా?







దాయాది పాకిస్తాన్ సైన్యం తాజాగా ఒక కీలకమైన ప్రకటన చేసింది -స్వదేశీ పరిజ్ఞానంతో సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి ఫతా-3ను తయారు చేశామని. మే 7న విడుదలైన ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) ప్రమోషనల్ వీడియోలో ఈ క్షిపణి చిత్రం ప్రపంచం ముందుకొచ్చింది. వెంటనే సోషల్ మీడియాలో హోరు మొదలైంది. ఇది భారత్ యొక్క బ్రహ్మోస్ క్షిపణికి సమానమా? పాకిస్తాన్ నిజంగా అంత సత్తా ఉన్న క్షిపణిని తయారు చేసిందా? ఈ ప్రశ్నలకు జవాబు కోసం రక్షణ నిపుణులు, పరిశోధకులు ఏం చెప్తున్నారో పరిశీలిద్దాం.

ఫతా-3 అంటే ఏమిటి?

ఫతా అనేది పాకిస్తాన్ అభివృద్ధి చేసిన క్రూయిజ్ క్షిపణుల శ్రేణి. ఇవి సుదూరంలోని నిర్దుష్ట లక్ష్యాలను ఛేదించేందుకు ఉపయోగించే సంప్రదాయ ఆయుధాలు. ఈ శ్రేణిలో ఫతా-1 పరిధి 140 కిలోమీటర్లు కాగా, ఫతా-2 పరిధి 400 కిలోమీటర్లు. ఫతా-4ను 750 కిలోమీటర్ల పరిధి ఉన్న భూ ఉపరితల ప్రయోగ క్షిపణిగా పరీక్షించారు. అయితే, ఫతా-3 మాత్రం ఈ శ్రేణిలో భిన్నమైన ఉద్దేశ్యంతో తయారైందని నిపుణులు చెప్తున్నారు. అది ప్రత్యేకంగా సూపర్‌సోనిక్ సామర్థ్యాన్ని సాధించడానికే రూపొందించారు.

టోరంటోకు చెందిన డిఫెన్స్ న్యూస్ అండ్ అనాలసిస్ గ్రూప్ ఖువ్వత్ వ్యవస్థాపకులు బిలాల్ హుస్సేన్ ఖాన్ ప్రకారం, ఐఎస్‌పీఆర్ విడుదల చేసిన వీడియో, చిత్రాలు ఫతా-3లో ప్రత్యేకమైన రామ్‌జెట్ ఇంజిన్ ఉన్నట్టు సూచిస్తున్నాయి. ఈ ఇంజిన్‌వల్లనే ఇది ధ్వని వేగంకంటే మూడునుండి నాలుగు రెట్లు అధిక వేగంతో దూసుకెళ్లగలదు. దీని డిజైన్ చైనాకు చెందిన హెచ్‌డీ-1 క్షిపణిని పోలి ఉందని కూడా చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. హెచ్‌డీ-1 అనేది 2018లో చైనాకు చెందిన ఒక మైనింగ్ కంపెనీ అభివృద్ధి చేసిన సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి. దీని వేగం గంటకు 2,716 నుంచి 4,321 కిలోమీటర్ల వరకు ఉంటుంది. పాకిస్తాన్ తన రక్షణ పరికరాల్లో ఎక్కువభాగం చైనానుంచి దిగుమతి చేసుకుంటుందనే విషయం దృష్ట్యా, హెచ్‌డీ-1 టెక్నాలజీని దేశీయంగా తయారు చేసే లైసెన్స్ పాకిస్తాన్ పొంది ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. పరిధి విషయానికి వస్తే.. ఫతా-3 అధికారిక వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. అయితే ఇది చైనా హెచ్‌డీ-1 ఎగుమతి గ్రేడ్ అయితే పరిధి 280 కిలోమీటర్లు మాత్రమే. కానీ పాకిస్తాన్ గతంలో ఎక్కువ పరిధిగల క్షిపణులు రూపొందించిన అనుభవం దృష్ట్యా దాన్ని 400నుంచి 500 కిలోమీటర్లకు పెంచే అవకాశముందని బిలాల్ హుస్సేన్ ఖాన్ భావిస్తున్నారు.

బ్రహ్మోస్ అసలు సత్తా ఏమిటి?

భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ క్షిపణి ప్రపంచంలో అత్యంత అధునాతనమైన సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులలో ఒకటిగా పేరొందింది. ఇది కూడా రామ్‌జెట్ ఇంజిన్ వాడుతుంది. గంటకు సుమారు 290 కిలోమీటర్ల వేగంతో సూపర్‌సోనిక్ గతిలో దూసుకెళ్తుంది. ఇంత వేగంతో వస్తున్న క్షిపణిని అడ్డుకోవడం వ్యతిరేక శక్తులకు దాదాపు అసాధ్యం. లక్ష్యానికి తనను తాను రక్షించుకునే సమయమే ఉండదు. అంతే కాదు, శత్రు రాడార్ పట్టుబడకుండా తప్పించుకుంటూ తక్కువ ఎత్తులో ప్రయాణించే సామర్థ్యమూ ఉంది. "ఫైర్ అండ్ ఫర్గెట్" సిద్ధాంతంపై పనిచేసే బ్రహ్మోస్‌ను ఒకసారి ప్రయోగిస్తే చాలు -అది లక్ష్యాన్ని చేరే వరకు నిరంతర పర్యవేక్షణ అవసరం లేదు. భూమినుంచి, ఆకాశంనుంచి, సముద్రంనుంచి -మూడువైపుల నుంచీ ప్రయోగించగలిగే సత్తా ఉండటం బ్రహ్మోస్‌ను మరింత ప్రమాదకరంగా మారుస్తోంది.


పోలిక సాధ్యమేనా?

ఇప్పుడు అసలు ప్రశ్నకు వద్దాం.. ఫతా-3కి బ్రహ్మోస్‌తో పోటీపడే సామర్థ్యం ఉందా? ఉపరితలంగా చూస్తే రెండూ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులే. రెండూ రామ్‌జెట్ ఇంజిన్ వాడతాయి. రెండూ భూఉపరితలం, ఆకాశంనుంచి ప్రయోగించవచ్చు. రెండూ తక్కువ ఎత్తులో ప్రయాణించి రాడార్‌ను తప్పించుకోగలవు. గైడెన్స్, ట్రాకింగ్ టెక్నాలజీ విషయంలో కూడా ఫతా-3 సామర్థ్యం బ్రహ్మోస్‌ను పోలి ఉంటుందని నిపుణులు అంగీకరిస్తున్నారు. అయితే, లోతుగా చూస్తే వ్యత్యాసాలు స్పష్టంగా కనిపిస్తాయి. బ్రహ్మోస్ అనేది దశాబ్దాల పరిశోధన. భారత-రష్యా సంయుక్త సైనిక సాంకేతిక అనుభవం. వాస్తవ యుద్ధ పరిస్థితుల్లో నిరూపించుకున్న విశ్వసనీయత కలిగిన క్షిపణి. దీనికి భిన్నంగా ఫతా-3 ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. దాని వివరాలు, పరిధి, సామర్థ్యాలు ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. పైగా, రామ్‌జెట్, స్క్రామ్‌జెట్ ఇంజిన్‌లను స్వతంత్రంగా రూపొందించడానికి అవసరమైన ఆధునిక సౌకర్యాలు పాకిస్తాన్‌కు లేవని నిపుణులు స్పష్టంగా చెప్తున్నారు. చైనా సహాయం లేకుండా ఈ క్షిపణి తయారు కాదన్నది వాస్తవం. అంటే.. ఫతా-3 అనేది పాకిస్తాన్ స్వదేశీ సత్తా కాదు. చైనా సాంకేతిక విజ్ఞానంపై ఆధారపడిన ఒక ప్రయత్నం మాత్రమే.

భవిష్యత్తులో క్రూయిజ్ క్షిపణుల పాత్ర ఏమిటి?

గత ఏడాది జరిగిన భారత్-పాకిస్తాన్ సైనిక ఘర్షణలో భారత్ బ్రహ్మోస్‌ను, పాకిస్తాన్ ఫతా-1ను ప్రయోగించినట్లు నివేదికలు చెప్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్య సంఘర్షణలు స్పష్టంగా చూపించిన ఒక పాఠం ఏమిటంటే -ఆధునిక యుద్ధాల్లో క్షిపణులు, డ్రోన్‌ల పాత్ర నిర్ణయాత్మకంగా మారిందని. సుదూర బాలిస్టిక్ క్షిపణులతో పోలిస్తే క్రూయిజ్ క్షిపణులు రాడార్‌ను తప్పించుకోగలవు, సూపర్‌సోనిక్ వేగంతో శత్రువుకు స్పందించే సమయం ఇవ్వకుండా దెబ్బతీయగలవు. ఫతా-3 వంటి అత్యంత కచ్చితత్వంతో దాడిచేయగల క్షిపణులు శత్రురక్షణ వ్యవస్థలనే లక్ష్యంగా చేసుకుంటే, తొలి దాడిలోనే నిర్ణయాత్మక ఫలితాలు రాబట్టవచ్చని పాకిస్తాన్ మాజీ బ్రిగేడియర్ డాక్టర్ తుగ్రాల్ యామిన్ వ్యాఖ్యానించారు.

ఫతా-3 పాకిస్తాన్ సైనిక సామర్థ్యంలో ఒక ముందడుగు అనడంలో సందేహం లేదు. కానీ అది బ్రహ్మోస్‌కు సమానమా అంటే -ఇప్పటికి కాదు. బ్రహ్మోస్ వాస్తవ యుద్ధంలో నిరూపించుకున్న క్షిపణి. ఫతా-3 ఇంకా వీడియో ఫ్రేముల్లోనే ఉంది. సాంకేతిక స్వావలంబన లేకుండా, చైనా చేతి కీలుబొమ్మగా రూపొందిన క్షిపణి -ప్రచారంలో ఎంత పెద్దగా కనిపించినా, రణరంగంలో అది మరో విషయం. పాకిస్తాన్ ప్రకటనలు వినడానికి శక్తిమంతంగా ఉంటాయి. నిరూపించుకోవడానికి మాత్రం ఇంకా చాలా దూరం ఉంది!



చెట్టును నరకాలంటే వందసార్లు గొడ్డలి వేయాలి. తొంభై తొమ్మిదో దెబ్బదగ్గర ఆగిపోయిన వాడికి -అడవి దక్కదు. నూరోసారి చేయి ఎత్తిన వాడికే విజయం వొంగి దారిస్తుంది. పట్టుదల అంటే అదే. -పడిపోయినప్పుడు లేవడం కాదు, పడిపోతానని తెలిసినా ముందుకు నడవడం. ఓటమి వచ్చినప్పుడు ఆగిపోవడం సులభం.. కానీ ఆగకుండా ఉండటమే అసలైన శక్తి. చీకటిలో దారి కనపడకపోయినా నడవడం మానని వాడికే తెల్లవారు జామున వెలుతురు కనిపిస్తుంది. ప్రతి వైఫల్యమూ ఒక పాఠం, ప్రతి పతనమూ ఒక పునర్నిర్మాణానికి పునాది.

-మహాదేవ

వింతల్లో వింతలు

## వామ్మో.. అపార్ట్‌మెంటా?



మీ ఇంట్లో రెండు గదులు చాలట్లేదని బాధపడుతున్నారా? అయితే ఒక్కసారి మోనాకోవైపు చూడండి. అక్కడ ఒక మహానుభావుడు ఏకంగా 21 గదుల అపార్ట్‌మెంట్ కొన్నాడు -అదీ 554 మిలియన్ డాలర్లు పోసి! అంటే సుమారు నాలుగు వేల ఐదువందల కోట్లు. అదే అసలు సిసలైన అమీర్ జీవితం. ఉక్రెయిన్ కుబేరుడు రినాట్ అఖ్మెటోవ్ మోనాకోలోని లే రెంజో భవనంపైన అయిదు అంతస్తులు కొనేశాడు. కిందనుంచి చూస్తే మేఘాలు కనిపిస్తాయేమో కానీ, పైన మాత్రం మెడిటెరేనియన్ సముద్రం దర్శనమిస్తుంది. ప్రైవేట్ పూల్, జకూజీ, ఎనిమిది పార్కింగ్ స్థలాలు -ఇవన్నీ ఉన్నాయి. అంటే కార్లు పార్క్ చేయడానికే మన ఇళ్లకంటే పెద్ద స్థలముంది!

లండన్‌లో 350 మిలియన్ డాలర్లకు అమ్ముడైన మేన్షన్ రికార్డు ఈ ఒక్క కొనుగోలుతో చిత్తుచిత్తుగా తుడిచిపెట్టుకుపోయింది. నిపుణులు అంటున్నారు -అల్ట్రా లగ్జరీ మార్కెట్ పెరుగుతోందని. మనం అనుకోవాలి.. మన ఈఎంఐలు తగ్గట్లేదని!

# కింగ్ కొట్టేశాడు..

**కోహ్లి మెరుపు శతకం**

**ఎనిమిదో విజయంతో అగ్రస్థానానికి ఆర్సీబీ**

**కోల్‌కతా పరాజయం రాయ్‌పుర్**



మంచి ఫామ్‌లో ఉన్న ఆర్సీబీ ఐపీఎల్-19 ప్లేఆఫ్స్‌కు మరింత చేరువైంది. ఆల్‌రౌండ్ ఆధిపత్యాన్ని ప్రదర్శించిన ఈ డిఫెండింగ్ ఛాంపియన్.. ఎనిమిదో విజయంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. విరాట్ కోహ్లి మెరుపు శతకం చేసిన వేళ.. ఆర్సీబీ బుధవారం కోల్‌కతా నైట్‌రైడర్స్‌ను అలవోకగా ఓడించింది. 11 మ్యాచ్‌ల్లో ఆరో ఓటమి చవిచూసిన కేకేఆర్, ప్లేఆఫ్స్ రేసు నుంచి దాదాపుగా నిష్క్రమించినట్లే.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సత్తా చాటింది. ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో కోల్‌కతాపై ఘనవిజయం సాధించింది. రఘువంశీ (71; 46 బంతుల్లో 7ఐ4, 3ఐ6), రింకు సింగ్ (49 నాటౌట్; 29 బంతుల్లో 3ఐ4, 2ఐ6) రాణించడంతో మొదట కోల్‌కతా 4 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. అనంతరం బంతితో కేకేఆర్ తేలిపోయింది. విరాట్ కోహ్లి (105 నాటౌట్; 60 బంతుల్లో 11ఐ4, 3ఐ6) సూపర్ సెంచరీ సాధించడంతో లక్ష్యాన్ని బెంగళూరు 19.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దేవ్‌దత్ పడిక్కల్ (39; 27 బంతుల్లో 7ఐ4) కూడా రాణించాడు. విరాట్ ధనాధన్: ఛేదనలో ఓపెనర్ బెతెల్ (15) త్వరగానే ఔటైనప్పటికీ విరాట్ కోహ్లి జోరుతో బెంగళూరు అలవోకగా విజయాన్నందుకుంది. గత రెండు మ్యాచ్‌ల్లో డకౌటైన కోహ్లి ఈసారి అదరగొట్టాడు. వీలైనప్పుడల్లా బంతిని బౌండరీ దాటిస్తూ జట్టును లక్ష్యం దిశగా నడిపించాడు. వైభవ్ అరోరా ఓవర్లో నాలుగు ఫోర్లు కొట్టిన అతడు.. కార్తీక్ త్యాగి బౌలింగ్‌లో ఓ బంతిని సిక్స్‌గా మలిచాడు. పడిక్కల్ కూడా బ్యాట్ ఝుళిపించాడు. త్యాగి, నరైన్ ఓవర్లలో రెండేసి ఫోర్లు దంచేశాడు. పదో ఓవర్లో ఆర్సీబీ స్కోరు 100 దాటింది. కోహ్లి 32 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. పది ఓవర్ల తర్వాత కూడా కోహ్లి ఎలాంటి శ్రమ లేకుండా పరుగులు రాబట్టాడు. అయితే పడిక్కల్‌ను త్యాగి ఔట్ చేయడంతో 92 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. అతడి స్థానంలో వచ్చిన పాటీదార్ (11) సాధికారికంగా ఆడలేకపోయినా, కోహ్లి బౌండరీల వేట కొనసాగించడంతో ఆర్సీబీ లక్ష్యం దిశగా సాగింది. పాటీదార్‌ను నరైన్ ఎక్కువ సేపు నిలవనివ్వలేదు. ఆఖరి నాలుగు ఓవర్లలో బెంగళూరుకు 36 పరుగులు అవసరమయ్యాయి. జోరుమీదున్న కోహ్లి ప్రత్యర్థికి తమపై ఒత్తిడి తెచ్చే అవకాశమివ్వలేదు. ధనాధన్ బ్యాటింగ్‌ను కొనసాగించిన అతడు.. అనుకుల్ రాయ్ ఓవర్లో ఫోర్, సిక్స్‌తో సమీకరణాన్ని తేలికగా మార్చేశాడు. డేవిడ్ (2) కూడా ఔటైనా.. ఎలాంటి నాటకీయతకు అవకాశమివ్వకుండా జితేశ్ (8 నాటౌట్)తో కలిసి కోహ్లి పని పూర్తి చేశాడు. ఈ క్రమంలో అతను 58 బంతుల్లో ఐపీఎల్‌లో 9వ శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. రాణించిన రఘువంశీ: అంతకుముందు కోల్‌కతా ఇన్నింగ్స్‌లో రఘువంశీ ఆటే హైలైట్. అతడు ఇన్నింగ్స్‌కు వెన్నెముకలా నిలిచాడు. కోల్‌కతా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు ఎక్కువసేపు నిలవకున్నా ధాటిగా మొదలెట్టారు. డఫి బౌలింగ్‌లో వరుసగా 4, 6, 4 బాదిన అలెన్ (18).. భువనేశ్వర్ ఓవర్లో వెనుదిరిగాడు. డఫి వేసిన మరో ఓవర్లో వరుసగా 4, 6 బాదిన రహానె (19).. హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో ఓ ఫోర్ కొట్టి ఔటయ్యాడు. అయిదో ఓవర్లో అతడు నిష్క్రమించేటప్పటికి కోల్‌కతా స్కోరు 48. ఆ తర్వాత రఘువంశీ నిలబడ్డాడు. రెండు కీలక భాగస్వామ్యాలతో జట్టుకు మెరుగైన స్కోరును అందించాడు. గ్రీన్‌తో మూడో వికెట్‌కు 68 పరుగులు జోడించిన అతడు.. రింకుతో కలిసి మరో 76 పరుగులు జత చేశాడు. ఈ క్రమంలో అతడు ఈ సీజన్‌లో తన నాలుగో అర్ధశతకం సాధించాడు. డఫీ బౌలింగ్‌లో లాంగాన్‌లో సిక్స్ మొదలెట్టిన రఘువంశీ... వీలైనప్పుడల్లా బంతిని బౌండరీ దాటిస్తూ స్కోరుబోర్డును నడిపించాడు. పది ఓవర్లకు కోల్‌కతా 86/2తో నిలవగా.. రఘువంశీ చక్కని బ్యాటింగ్‌ను కొనసాగించాడు. కృనాల్ బౌలింగ్‌లో ఎక్స్‌ట్రా కవర్ మీదుగా అతడళ్ళి కొట్టిన సిక్స్‌నైతే చూసి తీరాల్సిందే. ఇన్నింగ్స్ ఆఖరి బంతికి గానీ రఘువంశీ వెనుదిరగలేదు. గ్రీన్ కూడా తన వంతు బాధ్యతను నిర్వర్తించాడు. 24 బంతుల్లో మూడు ఫోర్లు, సిక్స్‌తో 32 పరుగులు చేసిన అతడు.. ఇన్నింగ్స్‌ను నిర్మించడంలో రఘువంశీకి సహకరించాడు. మరోవైపు రింకు దూకుడు ఆఖరి అయిదు ఓవర్లలో కేకేఆర్‌కు 51 పరుగులు అందించింది.

# పంజాబ్ పుంజుకునేనా?

## ప్రాక్టీస్‌లో శార్దూల్, రోహిత్‌లతో శ్రేయస్



ధర్మశాల: బంతితో, బ్యాటుతో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది.. ఏడు మ్యాచ్‌ల్లో అజేయంగా నిలిచింది.. జోరుమీదున్న ఆ జట్టు ప్లేఆఫ్స్ చేరడం లాంఛనమే అనుకున్నారంతా! కానీ అనూహ్యంగా తడబడింది.. వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో పరాజయం పాలైంది.. ప్లేఆఫ్స్‌లో స్థానం కోసం పోరాడాల్సిన పరిస్థితికి చేరుకుంది. 11 మ్యాచ్‌ల్లో 13 పాయింట్లతో ఉన్న ఆ జట్టుకు కనీసం రెండు విజయాలు అవసరం. ఇదీ ఐపీఎల్-19లో పంజాబ్ కింగ్స్ పరిస్థితి. గురువారం ఆ జట్టు ముంబయి ఇండియన్స్‌ను ఢీకొంటుంది. పరాభవ పరంపరకు పంజాబ్ ఎలా అడ్డుకట్ట వేస్తుందన్నది ఆసక్తికరం. బౌలింగ్‌లో లోపాలున్నా బలమైన బ్యాటింగ్ వల్ల టోర్నీ ప్రథమార్ధంలో పంజాబ్ నెగ్గుకొచ్చింది. కానీ దిల్లీపై మంచి స్కోరే చేసినా పంజాబ్‌కు అది సరిపోలేదు. చివరి అయిదు ఓవర్లలో పేసర్ల పేలవ బౌలింగ్‌తో ఆ జట్టు దెబ్బతింది. ఈ ఐపీఎల్‌లో అన్ని జట్లలో అత్యంత పేలవ ఎకానమీ ఉన్న పేస్ దళం అర్ష్‌దీప్ సింగ్ నేతృత్వంలోని పంజాబ్‌దే. అర్ష్‌దీప్ చాలా మ్యాచ్‌ల్లో ఓవర్‌కు పదికి పైగా పరుగులిచ్చాడు. ఈ మ్యాచ్‌తోనైనా పేసర్లు పుంజుకుంటారని పంజాబ్ ఆశిస్తోంది. బ్యాటింగ్‌లో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ తిరిగి పరుగుల బాట పట్టాల్సివుంది. పంజాబ్ క్యాచింగ్, గ్రౌండ్ ఫీల్డింగ్ కూడా బాగా మెరుగుపడాలి. మరోవైపు ఈ టోర్నీలో ముంబయి ఇండియన్స్ ప్రదర్శన పేలవం. 8 పరాజయాలతో ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే ఇక కోల్పోయేదేమీ లేని స్థితిలో ఆ జట్టు స్వేచ్ఛగా ఆడే అవకాశముంది. అది పంజాబ్‌కు ప్రమాదమే. చిన్న గాయం వల్ల గత రెండు మ్యాచ్‌ల్లో ఆడలేపోయిన కెప్టెన్ హార్దిక్ పాండ్య.. ఈ పోరులైనా బరిలోకి దిగుతాడో లేదో చూడాలి.

# హీరోలే డూప్‌లు వాడేస్తుంటే ఇంత సాహసం ఎందుకు?

గత కొంత కాలంగా స్టార్ హీరోలు పాన్ ఇండియా సినిమాలకు హై రిస్క్ ఉన్న యాక్షన్ సీక్వెన్స్‌ల కోసం బాడీ డబుల్‌ని వాడేస్తున్నారని, సాహసాలు చేయడానికి ఇష్టపడటం లేదని, అయితే ఈ విషయాన్ని హీరోలు బయటికి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటారని నటుడు, డైరెక్టర్ రవిబాబు ఇటీవల ఓ బాంబ్ పేల్చిన విషయం తెలిసిందే. హీరోలు ఇలా రిస్క్ యాక్షన్ సీన్‌ల విషయంలో బాడీ డబుల్స్‌ని వాడేస్తుంటే హీరోయిన్ రష్మిక మందన్న మాత్రం అందుకు పూర్తి భిన్నంగా రిస్క్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

గత ఏడాది పలు క్రేజీ సినిమాల్లో నటించి టాక్ ఆఫ్ ది ఇండియాగా నిలిచిన రష్మిక ప్రస్తుతం భర్త విజయ్ దేవరకొండతో కలిసి -రణబాలి-లో నటిస్తూనే ఓ పవర్ ఫుల్ స్టోరీతో రూపొందుతున్న లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ డ్రామా -మైసా-లో నటిస్తోంది. దీనికి రవీంద్ర పుల్లె దర్శకుడు. ఇందులో టైటిల్ పాత్ర పోషిస్తున్న రష్మిక ఈ సినిమా కోసం ఎంత రిస్క్ చేయడానికైనా వెనుకాడటం లేదు. ఈ సినిమా కోసం మునుపెన్నడూ లేని విధంగా రష్మిక మందన్న ఓ సాహసం చేయడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ మూవీ కోసం గోండు తెగకు చెందిన మువతిగా పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతోంది. ఇటీవల విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. ఈ సినిమా కోసం రష్మిక తాజాగా పెద్ద రిస్కే చేసిందని తెలిసింది. ఆ విషయాన్ని స్వయంగా డైరెక్టర్ రవీంద్ర పుల్లె వెల్లడించడంతో అంతా షాక్ అవుతున్నారు. ఇందులో టైటిల్ పాత్ర పోషిస్తున్న రష్మిక పాత్ర చాలా ప్రభావవంతంగా ఉంటుందని, ఆమె ప్రదర్శించే కోపం, ఆవేశం ఈ సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయన్నారు.



ఇటీవల కేరళలోని అతిర జలపాతం వద్ద అత్యంత క్లిష్టమైన ఓ యాక్షన్ సీన్‌ని షూట్ చేశాం. అయితే ఈ సన్నివేశం కోసం రష్మిక 80 అడుగుల ఎత్తు నుంచి ఎలాంటి డూప్ లేకుండా దూకారు. ఆ సమయంలో ఆమె చేతులకు, కాళ్లకు గాయాలయ్యాయి. అయినా విరామం తీసుకోకుండా షూటింగ్‌లో పాల్గొన్నారు. సినిమా పట్ల, నటన పట్ల ఆమెకున్న నిబద్ధతను చూసి టీమ్ అంతా ఆశ్చర్యపోయాం- అన్నారు.అయితే ఈ విషయం తెలిసిన నెటిజన్‌లు, అభిమానులు మాత్రం స్టార్ హీరోలే రిస్కీ యాక్షన్ సీక్వెన్స్‌లు చేయడానికి భయపడుతున్నారు. ఇందు కోసం బాడీ డబుల్‌లని వాడేస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో ఎలాంటి డూప్ లేకుండా ఇలా రిస్క్‌లు చేయడం అవసరమా? అని వాపోతున్నారు. 80 అడుగుల ఎత్తులో నుంచి దూకడం అనేది కరెక్ట్ కాదని, ఇకపై అలాంటి రిస్క్‌లకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.



సోనాల్ చౌహాన్ యొక్క పూల్‌సైడ్ ఫోటోషూట్ వైరల్‌గా మారింది

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com